News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :267 | ఖమ్మం | శుక్రవారం, అక్టోబర్ 30, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

వికసిత్ భారత్‌కు సమష్టి కృషి

- రాష్ట్రాభివృద్ధికి కేంద్రం సహకారం
- సీఎం రేవంత్‌రెడ్డి
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం
- ఆర్ఆర్ఆర్‌తో హైదరాబాద్‌కు కొత్త ఊపు
- పెట్టుబడులకు తెలంగాణ అనుకూలం
- ఐటీ, ఫార్మా రంగాల్లో హైదరాబాద్ సత్తా

హైదరాబాద్

తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కేంద్రం నిర్దేశించిన వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్రం ముందుకు సాగుతోందని చెప్పారు. 2047 నాటికి భారత్ 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకుందని, అందులో తెలంగాణ మూడు ట్రిలియన్ డాలర్ల వాటాను అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ఢిల్లీలోని తాజ్ ప్యాలెస్‌లో నిర్వహించిన ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ సన్నాహక కార్యక్రమంలో ఆయన పెట్టుబడిదారులను ఉద్దేశించి ప్రసంగించారు. తెలంగాణ అభివృద్ధి విషయంలో కేంద్రంతో కలిసి ముందుకు సాగుతామని రేవంత్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి - మిగతా3లో

పోలీసుల లాఠీలకు భయపడొద్దు

- నవంబర్1న ర్యాలీకి తరలిరండి
- ప్రజలకు రాహుల్ గాంధీ పిలుపు
- ఇండీ కూటమి నవంబర్ 1న తలపెట్టిన చలో ఢిల్లీ ర్యాలీలో ప్రతిఒక్కరూ పాల్గొనాలి
- తమ కుతంత్రాలను ప్రయోగించే దమ్ము బీజేపీకి లేదు
- దేశాన్ని కాపాడుకోవడానికి కలిసికట్టుగా నడుద్దాం

డిజిటల్ మోసాలకు బ్యాంకులే నష్టపరిహారం చెల్లించేలా జవాబుదారీగా చేయాలి

- బ్యాంకులే నష్టపరిహారం చెల్లించాలి
- అసాధారణ లావాదేవీలపై నిఘా
- తగ్గిన డిజిటల్ అరెస్ట్ కేసులు
- విద్యావంతులూ మోసపోతున్నారు
- డిజిటల్ అరెస్టులపై సీజేఐ ఆగ్రహం

నీటి వృథాపై ఫిర్యాదు చేయండి

- 'పానీ' యాప్‌ను ప్రారంభించిన జలమండలి
- నీటి దుర్వినియోగాన్ని అరికట్టేందుకు కొత్త కార్యక్రమం
- ఫొటోలు, వీడియోలతో ఫిర్యాదు చేసే అవకాశం
- నీటిని వృథా చేస్తే జరిమానాలు
- 'సేవ్ వాటర్ వాలంటీర్'గా నమోదు చేసుకోవచ్చు

హైదరాబాద్

నగరంలో నీటి దుర్వినియోగాన్ని అరికట్టేందుకు హైదరాబాద్ జలమండలి ప్రత్యేక చర్యలు చేపట్టింది. ప్రజలను నీటి సంరక్షణలో భాగస్వాములను చేస్తూ 'పానీ' పేరుతో ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్.. జలమండలి ఎండీ అశోక్ రెడ్డితో కలిసి గురువారం జలమండలి కార్యాలయంలో ఈ యాప్‌ను ఆవిష్కరించారు. నీటి వృథాను అరికట్టడంతో పాటు తాగునీటి ప్రాధాన్యంపై - మిగతా3లో

మహువా మొయిత్రా పిటిషన్ కొట్టివేత

- సెబీకి ఆదేశాలు ఇవ్వలేమన్న సుప్రీం
- కొత్త నియంత్రణ విధానం సృష్టించలేం
- పెట్టుబడిదారుల వివరాలపై వాదనలు
- పారదర్శకతపై పిటిషనర్ ఆందోళన

ఎరుపెక్కిన ఆకాశం..

- ఛత్తీస్‌గఢ్‌లో పలుచోట్ల రక్తవర్ణంలోకి మారిన ఆకాశం
- అర్నబ్ తుపాను ప్రభావంతోనే ఈ పరిస్థితి అని నిపుణుల అంచనా
- 'స్ట్రేంజర్ థింగ్స్' సిరీస్‌తో పోలుస్తూ నెటిజన్ల వైరల్ పోస్టులు
- ఇనుము అధికంగా ఉండే ధూళి కణాలే దీనికి కారణమని వెల్లడి
- ఏపీ తీరాన్ని తాకిన అర్నబ్ తుపాను తీవ్ర నష్టాన్ని మిగిల్చిన వైనం

మార్చి నాటికి భారత్‌లో ఎండలతో 55 వేల మరణాల ముప్పు?

- ఎల్‌నినోపై కొత్త అంచనా!
- మార్చిలోనే ఎక్కువ మరణాలు సంభవించే అవకాశం ఉందని వెల్లడి
- ప్రపంచవ్యాప్తంగా 3.73 లక్షల మరణాల అంచనా
- నైజీరియాలో 56 వేల మరణాల ప్రమాదం ఉందన్న క్లైమేట్ ఇంపాక్ట్ ల్యాబ్
- ఎల్‌నినో ప్రభావం 2027 ప్రారంభం వరకు కొనసాగే అవకాశం

రైతుల ఆత్మహత్యలు పట్టవా?

- రాష్ట్రం కరువులో ఉంటే.. మూసీ సుందరీకరణ ఎందుకు?
- ప్రజల గొంతు నొక్కితే అదేనా పబ్లిక్ హియరింగ్?
- మూసీ ప్రాజెక్టు డీపీఆర్ ఏది?
- 10 టీఎంసీల నీటిని మూసీకి తరలించడంపై ఆగ్రహం
- మూసీ పేరుతో లక్షన్నర కోట్ల దోపిడీకి కుట్ర
- తాగునీటికి కటకట.. సుందరీకరణకు ప్రాధాన్యమా?
- కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ధ్వజం

550 ఎకరాలు ప్రభుత్వానివే

- మియాపూర్ భూములపై సుప్రీం తీర్పు
- 23 ఏళ్ల వివాదానికి తెర
- ప్రైవేటు వ్యక్తుల అప్పీళ్లు కొట్టివేత
- ప్రభుత్వానికి అనుకూలంగా ధర్మాసనం తీర్పు

హైదరాబాద్

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం మియాపూర్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 100, 101కు సంబంధించిన భూ వివాదంలో సుప్రీంకోర్టు కీలకతీర్పు వెలువరించింది. సుమారు 550 ఎకరాలకిపైగా విస్తీర్ణంలో ఉన్న ప్రభుత్వ భూములపై హక్కులు కోరుతూ ప్రైవేట్ వ్యక్తులు దాఖలు చేసిన అప్పీళ్లను కొట్టివేసింది. దీంతో వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములపై - మిగతా3లో

రబీ సాగుపై ఎల్‌నినో పంజా

- దేశవ్యాప్తంగా 59 శాతం పడిపోయిన గోధుమల సాగు
- ఆందోళనలో రైతులు!
- ఎల్‌నినో ఎఫెక్ట్ రబీ పంటల సాగుపైనా పడింది
- దేశంలో ఈ రబీ పంటల సాగు విస్తీర్ణం 28.26 లక్షల హెక్టార్ల నుంచి 18.02 లక్షల హెక్టార్లకు తగ్గింది

బంగాళాఖాతంలో కొత్త అల్పపీడనం

- అర్నబ్ తుపాను ప్రభావం నుంచి కోలుకోకముందే మరో ముప్పు
- దక్షిణ అండమాన్ సముద్రంలో కొత్త అల్పపీడనం
- రానున్న 48 గంటల్లో వాయుగుండంగా మారే అవకాశం
- నవంబర్ 2, 3 తేదీల్లో ఉత్తర, దక్షిణ కోస్తాంధ్రలో భారీ వర్షాలు
- కొత్త హెచ్చరికతో రైతులు, తీరప్రాంత ప్రజల్లో ఆందోళన

రైతుల ఆత్మహత్యలు పట్టవా?

హైదరాబాద్: రాష్ట్రం కరువు పరిస్థితులను ఎదుర్కొంటుంటే మూసీ సుందరీకరణకు ప్రభుత్వం ప్రాధాన్యమివ్వడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రజల అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేసే అవకాశం లేకుండా పబ్లిక్ హియరింగ్ నిర్వహించడం ఏమిటని ప్రశ్నించారు. మూసీ ప్రాజెక్టు వివరాలను బహిర్గతం చేయకుండా, ప్రజాభిప్రాయ సేకరణను నామమాత్రంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

ప్రజల గొంతు నొక్కితే ఎలా?

ప్రజల గొంతు నొక్కుతూ పబ్లిక్ హియరింగ్ నిర్వహించడం ఏ విధమైన ప్రజాభిప్రాయ సేకరణ అని కేటీఆర్ ప్రశ్నించారు. రాజ్యాంగ పరిరక్షణ గురించి మాట్లాడే రాహుల్ గాంధీ.. కాంగ్రెస్ పాలిత తెలంగాణలో జరుగుతున్న పరిణామాలను గమనించాలని సూచించారు. ప్రజలకు స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను వెల్లడించే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. మూసీ ప్రాజెక్టు ముసుగులో వేలాది ఎకరాల భూముల విషయంలో అక్రమాలకు అవకాశం కల్పిస్తున్నారని అధికారుల నుంచి సమాచారం అందుతోందని కేటీఆర్ ఆరోపించారు. ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో అడిగినా ప్రభుత్వం సమాధానం ఇవ్వడం లేదని విమర్శించారు.

కరువును పట్టించుకోరా?

రాష్ట్రంలో రైతులు కరువు పరిస్థితులతో ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం వారి సమస్యలను పట్టించుకోవడం లేదని కేటీఆర్ విమర్శించారు. ఆదిలాబాద్ జిల్లాలో వారం రోజుల్లో నలుగురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారని పేర్కొంటూ, రైతుల కన్నీళ్లు తుడవడంపై ప్రభుత్వానికి శ్రద్ధ లేదని ఆరోపించారు. పంటలు ఎండిపోవడం, పశువులకు మేత కొరత ఏర్పడటం వంటి సమస్యలపై దృష్టి సారించాలని కోరారు. హైదరాబాద్‌లో తాగునీటి అవసరాలు పెరుగుతున్నాయని, రోజుకు సుమారు ఏడు వేల ట్యాంకర్ల నీటిని బుక్ చేస్తున్నారని కేటీఆర్ తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో మల్లన్నసాగర్ నుంచి 10 టీఎంసీల నీటిని తీసుకొచ్చి మూసీ సుందరీకరణకు వినియోగిస్తామని చెప్పడం సమంజసం కాదని విమర్శించారు. సాగు, తాగునీటి అవసరాలకు ప్రాధాన్యమిచ్చిన తర్వాతే సుందరీకరణ వంటి కార్యక్రమాలపై నిర్ణయం తీసుకోవాలని సూచించారు.

డీపీఆర్ ఎందుకు బయటపెట్టడం లేదు?

మూసీ ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌ను ప్రభుత్వం బహిర్గతం చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తమ ప్రభుత్వ హయాంలోనే రూ.4 వేల కోట్లతో మురుగునీటి శుద్ధి కేంద్రాల (ఎస్‌టీపీలు) నిర్మాణం చేపట్టామని, మొత్తం ప్రాజెక్టును సుమారు రూ.16 వేల కోట్లతో పూర్తి చేయవచ్చని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఆసియా అభివృద్ధి బ్యాంకు నుంచి రుణం తీసుకుంటున్నట్లు చెబుతోందని, అయినప్పటికీ ప్రాజెక్టు వివరాలను వెల్లడించడం లేదని విమర్శించారు. మూసీ ప్రాజెక్టుకు నిధులు ఎక్కడి నుంచి సమకూరుస్తున్నారో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఖజానాలో నిధులు లేవని చెబుతున్న ప్రభుత్వం.. మూసీ సుందరీకరణకు మాత్రం భారీగా ఖర్చు చేసేందుకు ఎలా సిద్ధమవుతోందని ప్రశ్నించారు.

మేడిగడ్డపై చర్యలేవీ?

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి సారించడం లేదని కేటీఆర్ ఆరోపించారు. బ్యారేజీకి సంబంధించిన సమస్యలపై సమగ్ర విచారణ జరిపి, అవసరమైన మరమ్మతులు చేపట్టాలని కోరారు. బ్యారేజీని తిరిగి వినియోగంలోకి తీసుకురావడంతోపాటు కృష్ణా, గోదావరి నదుల్లో తెలంగాణకు రావాల్సిన నీటి వాటాపై ప్రభుత్వం చొరవ చూపాలని సూచించారు. రాష్ట్రంలో నీటి సమస్యలు, రైతుల ఇబ్బందులు, సాగునీటి అవసరాల పరిష్కారానికి ప్రాధాన్యమివ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తూ మూసీ ప్రాజెక్టు వివరాలను పారదర్శకంగా వెల్లడించాలని, ప్రజాభిప్రాయ సేకరణను నిబంధనల ప్రకారం నిర్వహించాలని కోరారు.

చామంతి పూలతో లాభాల బాట..

నిజామాబాద్ : మారుతున్న కాలానికి అనుగుణంగా, సంప్రదాయ పంటల సాగుతో నష్టాలను చవిచూస్తున్న రైతులు ప్రత్యామ్నాయ, లాభసాటి పంటల వైపు మళ్లుతున్నారు. ఈ కోవలోనే అనంతపురం జిల్లా నార్పల మండలం వెంకటాం గ్రామానికి చెందిన రైతు రఫీ చామంతి పూల సాగులో అనూహ్య విజయం సాధిస్తున్నారు. మార్కెట్ అవసరాలను, పండగల డిమాండ్‌ను అర్థం చేసుకుని వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవచ్చని ఆయన నిరూపిస్తున్నారు. రైతు రఫీ తనకున్న ఆరు ఎకరాల వ్యవసాయ క్షేత్రాన్ని రెండు ఎకరాల చొప్పున మూడు భాగాలుగా విభజించారు. ప్రతి విభాగంలో విడతల వారీగా వివిధ రకాల చామంతి పూలను నాటారు. సాధారణంగా చామంతి సాగును జూన్-జులై నెలల్లో ప్రారంభిస్తారు. దీనివల్ల శీతాకాలంలో, కార్తీక మాసం, పెళ్లిళ్ల సీజన్‌లో అధిక దిగుబడులు వస్తాయి. అయితే రఫీ దసరా, దీపావళి, సంక్రాంతి వంటి ప్రధాన పండగల సీజన్‌ను లక్ష్యంగా చేసుకుని ముందుగానే మొక్కలు నాటారు. దీనివల్ల పండగల సమయంలో పూలకు అధిక గిరాకీ, మంచి ధర లభిస్తున్నాయి.ప్రస్తుతం ఆయన పొలంలో బుల్లెట్ (తెలుపు, పసుపు రకాలు), ఐశ్వర్య, ముస్కిన్ వైట్, పేపర్ ఎల్లో, పేపర్ వైట్, పూర్ణిమా ఎల్లో, పూర్ణిమా వైట్ వంటి వివిధ రకాల చామంతులు సాగవుతున్నాయి. బెంగళూరు, హైదరాబాద్, తెలంగాణ ప్రాంతాల నుండి ఒక్కో మొక్కను రూ. 1.50 చొప్పున కొనుగోలు చేసి, రవాణా, నాటడానికి కలిపి రూ. 2 ఖర్చు అయ్యిందని రఫీ తెలిపారు. వేసవిలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా రాత్రి 12 గంటల నుంచి తెల్లవారుజామున 4 గంటల వరకు కూలీలను పెట్టి మొక్కలను నాటించారు. మొక్కకు మొక్కకు మధ్య ఒక అడుగు దూరం ఉండేలా జాగ్రత్త పడ్డారు. మొక్కలు నాటిన ఐదు నెలలకు దిగుబడి ప్రారంభమవుతుంది. సాగులో భాగంగా ఎరువులు, పురుగుమందుల వాడకంలో రఫీ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. మొదట డీఏపీ, ఆ తర్వాత ట్రిపుల్ 8, ట్రిపుల్ 28 వంటి ఎరువులను ఉపయోగిస్తారు. డ్రిప్ ద్వారా 13-45-13, 12-0-61 వంటి వాటిని అందిస్తూ, మధ్యమధ్యలో న్యూట్రియెంట్స్, ఫార్ములా 6, హ్యూమిక్ పౌడర్ వంటి వాటిని కూడా వాడుతున్నారు. చామంతి పూలకు సాధారణంగా మొగ్గ వచ్చే వరకు తెగుళ్లు పెద్దగా రావు, కానీ మొగ్గ వచ్చిన తర్వాత పురుగులు, తెగుళ్ల బెడద ఎక్కువగా ఉంటుందని, వాటి నివారణకు అవసరమైన మందులను వాడుతున్నామని రఫీ వివరించారు.చామంతి పూల కోత సుమారు రెండు నెలల పాటు నిరంతరం కొనసాగుతుంది, ఆ తర్వాత మూడో నెలలో దిగుబడి కాస్త తగ్గుతుంది. మొదటి కోతలోనే రెండు ఎకరాల నుంచి ఒక టన్ను పూలు వచ్చాయని, కిలో రూ. 200 చొప్పున రూ. 2 లక్షల ఆదాయం వచ్చిందని రఫీ తెలిపారు. మొత్తం పెట్టుబడి మొక్కలు నాటినప్పటి నుంచి రూ. 2.25 లక్షలు అయ్యిందని, మొదటి కోతతో పెట్టుబడి వెనక్కి వచ్చి, రెండో కోత నుంచి లాభాలు వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మార్కెటింగ్ విషయానికొస్తే, ఉదయం కోసిన పూలను అనంతపురం మార్కెట్‌కు, సాయంత్రం కోసిన పూలను బెంగళూరు, చెన్నై, మైసూరు వంటి పెద్ద నగరాలకు పంపిస్తారు. వ్యాపారులు స్వయంగా పొలానికి వచ్చి పూలను కొనుగోలు చేయడం వల్ల రవాణా ఖర్చులు తగ్గుతాయని తెలిపారు. నాణ్యత ఆధారంగా ధరలు మారుతాయని, మొదటి నాణ్యత పూలకు రూ. 275, రెండో నాణ్యతకు రూ. 150, మూడో నాణ్యతకు రూ. 100 వరకు ధర లభిస్తుందని వివరించారు. ఏ పంట అయినా సరే, నాణ్యత ఉంటేనే లాభాలు వస్తాయని, లేకపోతే పంట వ్యర్థమని రఫీ స్పష్టం చేస్తున్నారు. ఎప్పుడూ ఒకే పంట వేయకుండా, వినూత్నంగా ఆలోచిస్తూ, మార్కెట్‌కు అనుగుణంగా పంటలను ఎంచుకుంటే లాభాలు వాటంతట అవే వస్తాయని రైతు రఫీ తన అనుభవంతో నిరూపిస్తున్నారు.

మెట్రో రెండో దశకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్

హైదరాబాద్ : భాగ్యనగర ప్రజా రవాణా వ్యవస్థలో సరికొత్త విప్లవానికి నాంది పలుకుతూ హైదరాబాద్ మెట్రో రైల్ రెండో దశ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం అధికారికంగా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. నగరం నలుమూలలా శరవేగంగా విస్తరిస్తున్న ట్రాఫిక్ రద్దీని నియంత్రించడంతో పాటు అంతర్జాతీయ స్థాయి కనెక్టివిటీని తీసుకురావడమే లక్ష్యంగా మొత్తం రూ. 24,269 కోట్ల భారీ అంచనా వ్యయంతో ఈ విస్తరణ ప్రాజెక్టును కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ ఆమోదించింది. ఈ ప్రాజెక్టును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో 50:50 జాయింట్ వెంచర్‌గా చేపట్టనున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక ను కేంద్రం క్షుణ్ణంగా పరిశీలించి అనుమతులు మంజూరు చేయడంతో నగరవాసుల దశాబ్దాల నిరీక్షణకు తెరపడింది. ఈ రెండో దశ విస్తరణలో భాగంగా మొత్తం 76.4 కిలోమీటర్ల మేర 5 ప్రధాన కారిడార్లను నిర్మించనున్నారు. శంషాబాద్ విమానాశ్రయం అనుసంధానమే ప్రధాన లక్ష్యంగా రాయదుర్గం నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వరకు 29 కిలోమీటర్ల కారిడార్-4 అతిపెద్ద మార్గంగా రూపుదిద్దుకోనుంది. దీంతో పాటు పాతబస్తీ కనెక్టివిటీని పెంచుతూ ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కిలోమీటర్లు , మియాపూర్ నుంచి పటాన్‌చెరు వరకు 13.4 కిలోమీటర్లు , ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు 7.1 కిలోమీటర్లు , నాగోల్ నుంచి చాంద్రాయణగుట్ట మీదుగా మైలార్‌దేవ్‌పల్లి, ఆరాంఘర్ వరకు 19.4 కిలోమీటర్ల మేర మార్గాలను అభివృద్ధి చేయనున్నారు. ఈ రూట్లతో నగరంలోని ఐటీ కారిడార్లు, పారిశ్రామిక వాడలు, పాతబస్తీ , శివారు ప్రాంతాలకు నేరుగా మెట్రో అనుసంధానం ఏర్పడనుంది. ప్రాజెక్టు ఆర్థిక రూపకల్పనను పరిశీలిస్తే.. మొత్తం రూ. 24,269 కోట్ల వ్యయంలో కేంద్ర ప్రభుత్వం 18 శాతం రూ. 4,368 కోట్లు , తెలంగాణ ప్రభుత్వం 33 శాతం రూ. 8,008 కోట్లు భరించనున్నాయి. మిగిలిన 48 శాతం నిధులను రూ. 11,653 కోట్లు జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ , ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ వంటి అంతర్జాతీయ ఆర్థిక సంస్థల నుంచి దీర్ఘకాలిక రుణాల రూపంలో సమీకరించనున్నారు. రెండో దశను పూర్తిగా ప్రభుత్వ సంయుక్త యాజమాన్యంలో నిర్మించాలని నిర్ణయించడం ద్వారా పనుల్లో జాప్యాన్ని నివారించేందుకు పటిష్టమైన కార్యాచరణను సిద్ధం చేశారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును రాబోయే నాలుగేళ్లలో, అంటే 2029 నాటికి పూర్తి చేసి నగర ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు గడువుగా నిర్దేశించుకున్నారు. ఫేజ్-2 అందుబాటులోకి వస్తే హైదరాబాద్ మెట్రో నెట్‌వర్క్ దాదాపు 145 కిలోమీటర్లకు పైగా విస్తరించి, దేశంలోనే రెండో అతిపెద్ద మెట్రో వ్యవస్థగా మరింత పటిష్టపడనుంది.

వికసిత్ భారత్‌కు సమష్టి కృషి

-మొదటిపేజీ తరువాయి

కేంద్రం సహకరిస్తోందని, రెండు కొత్త విమానాశ్రయాలకు అనుమతులు మంజూరు చేసిందని పేర్కొన్నారు. ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు భారత్ సిద్ధమవుతోందని అన్నారు.

ఆర్ఆర్ఆర్‌తో కొత్త అవకాశాలు

హైదరాబాద్‌లో ఏరోస్పేస్ రంగ అభివృద్ధికి దివంగత రాజీవ్‌గాంధీ పునాది వేశారని సీఎం గుర్తుచేశారు. దేశంలో ఆర్థిక సంస్కరణలకు దివంగత ప్రధాని పీవీ నరసింహారావు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. హైదరాబాద్ చుట్టూ ప్రతిపాదిత ప్రాంతీయ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) నిర్మాణం పూర్తయితే నగర అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

వికసిత్ భారత్‌కు సమష్టి కృషి

2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు అన్ని రాష్ట్రాలు సమష్టిగా కృషి చేయాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ పిలుపునిచ్చారు. తెలంగాణ నిర్దేశించుకున్న మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యాన్ని ఆయన అభినందించారు. రాష్ట్రాలు సమన్వయంతో పనిచేస్తే దేశ ఎగుమతులు పెరిగి ఆర్థికాభివృద్ధి వేగవంతమవుతుందని పేర్కొన్నారు.

పెట్టుబడులకు అనుకూల రాష్ట్రం

పెట్టుబడులను ఆకర్షించడంలో తెలంగాణ ముందంజలో ఉందని భారత్ బయోటెక్ సీఎండీ సుచిత్ర ఎల్లా అన్నారు. పెట్టుబడుల సాధనకు సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న ప్రయత్నాలను అభినందించారు. ఐటీ, ఫార్మా రంగాల్లో హైదరాబాద్ ప్రత్యేక గుర్తింపు పొందిందని, జీనోమ్ వ్యాలీ నుంచి కోవాగ్జిన్ వంటి టీకా అభివృద్ధి జరిగిందని గుర్తుచేశారు. ఏరోస్పేస్, రక్షణ రంగాల తయారీ, ఎలక్ట్రానిక్స్, విమాన విడిభాగాల తయారీలో హైదరాబాద్‌కు విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు. డిసెంబర్‌లో జరగనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ రాష్ట్రంలో పెట్టుబడులకు కీలక వేదికగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

550 ఎకరాలు ప్రభుత్వానివే

-మొదటిపేజీ తరువాయి

సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న న్యాయ వివాదానికి ముగింపు లభించింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం మియాపూర్‌లోని సర్వే నంబర్ 100లో 277 ఎకరాల 5 గుంటలు, సర్వేనంబర్ 101లో 273 ఎకరాల 34 గుంటల ప్రభుత్వ భూమిగా రెవెన్యూ రికార్డుల్లో నమోదై ఉంది. ఆ భూములపై హక్కులు కోరుతూ ప్రైవేట్ వ్యక్తులు న్యాయస్థానాలను ఆశ్రయించారు. ఈ కేసుల్లో 1997లో ప్రత్యేక న్యాయస్థానం, 2003లో హైకోర్టు ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పుఇచ్చింది. ఆ తీర్పును సవాల్‌చేస్తూ ప్రైవేట్ వ్యక్తులు సుప్రీంకోర్టుకు వెళ్లారు. దాదాపు 23 ఏళ్లుగా ఈ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. 550 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో ఉన్న ప్రభుత్వ భూములపై హక్కులు కోరుతూ ప్రైవేట్ వ్యక్తులు దాఖలు చేసిన అప్పీళ్లను కొట్టివేస్తూ జస్టిస్ సుందరేశ్, జస్టిస్ సతీశ్ చంద్రశర్మతో కూడిన ధర్మాసనం తీర్పు వెలువరించింది. ఆ భూములను జాగీర్దార్ కైసరుద్దీన్ చట్టబద్ధమైన వారసులైన అమీరున్నిషా, ఇతరుల నుంచి చట్టబద్ధంగా పొందామని తమ పేరిట ఉన్న జీపీఏ, సనద్ హక్కులకు ఆటంకం కలగకుండా చూడాలని పిటిషన్‌దారులు కోరారు. రిజిస్టర్డ్ పత్రాలని రద్దు చేసే అధికారం తహసీల్దార్‌కు లేదని వాదించారు.

23 ఏళ్ల భూ వివాదానికి తెర

ప్రభుత్వ పక్షాన వాదించిన సీనియర్ న్యాయవాది శ్రీ వైద్యనాథన్ మియాపూర్ భూములు సర్కారుకే చెందుతాయని స్పష్టం చేశారు. అందుకు సంబంధించిన రెవెన్యూ రికార్డులు, సేత్వార్, ఖాసర్ రిజిస్టర్ గత న్యాయస్థానాల తీర్పులను ఆధారాలుగా సమర్పించారు. ప్రైవేట్ వ్యక్తులు హక్కులు కోరుతూ చూపిన రెవెన్యూ ఎంట్రీల్లో అవకతవకలున్నాయని గత న్యాయస్థానాలు గుర్తించిన అంశాలను కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇరుపక్షాల వాదనలు విన్న సుప్రీంకోర్టు ధర్మాసనం కోట్లాది రూపాయల విలువైన భూములు ప్రైవేట్‌వ్యక్తుల చేతుల్లోకి వెళ్లేందుకు కోర్టు అనుమతించబోదని స్పష్టంచేసింది. ఇలాంటి విషయాల్లో కోర్టు మౌనంగా ఉండలేదని పేర్కొంది. ఈ భూముల విషయంలో ప్రభుత్వం చూపిన చొరవని సుప్రీంకోర్టు ప్రశంసించింది. మియాపూర్ భూముల విషయంలో సుప్రీంకోర్టు తీర్పు ప్రభుత్వానికి అనుకూలంగా రావడంపై అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇన్నేళ్లుగా చేసిన పోరాటానికి ఫలితం దక్కిందని వ్యాఖ్యానించారు.

టి వృథాపై ఫిర్యాదు చేయండి

-మొదటిపేజీ తరువాయి

ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. నగరంలో ఎక్కడైనా నీటి వృథా కనిపిస్తే పౌరులు 'పానీ' యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. ఇందుకోసం నీటి వృథాకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను యాప్‌లో అప్‌లోడ్ చేసే అవకాశం కల్పించారు. ఫిర్యాదులను పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు జలమండలి అధికారులు వెల్లడించారు. నీటిని దుర్వినియోగం చేసిన వారికి జరిమానాలు విధిస్తామని స్పష్టం చేశారు.

ప్రతి ఇంట్లో ఇంకుడుగుంతలు ఏర్పాటు చేయాలి

నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భజలాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. భారీ వర్షాలు కురిసినప్పుడు కూడా నీటిని సద్వినియోగం చేసుకోవడంపై ప్రజలు దృష్టి సారించాలని సూచించారు. ప్రతి ఇల్లు, అపార్ట్‌మెంట్‌లో ఇంకుడుగుంతలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. నీటిని వృథా చేసే అలవాట్లను మార్చుకొని, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని పొదుపుగా వినియోగించాలని పిలుపునిచ్చారు.

'సేవ్ వాటర్ వాలంటీర్'గా అవకాశం

ప్రజలు 'సేవ్ వాటర్ వాలంటీర్'గా నమోదు చేసుకొని నీటి సంరక్షణ కార్యక్రమంలో భాగస్వాములు కావచ్చని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో చురుగ్గా పనిచేసే ఉత్తమ వాలంటీర్‌కు ముఖ్యమంత్రితో బ్రేక్‌ఫాస్ట్ లేదా లంచ్ సమావేశంలో పాల్గొనే అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు.

నగరానికి నీటి కొరత

హైదరాబాద్‌కు రోజుకు సుమారు 100 ఎంజీడీల నీటి కొరత ఉందని జలమండలి వివరించింది. వివిధ జలాశయాల నుంచి సుమారు 60 ఎంజీడీల నీటిని సర్దుబాటు చేస్తున్నట్లు తెలిపింది. దీంతో సరఫరాలో సుమారు 40 ఎంజీడీల కొరత మిగులుతోందని పేర్కొంది. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించాలని, నీటి వృథాను గుర్తిస్తే 'పానీ' యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

ఒకే రోజు పరీక్షలా...

హైదరాబాద్ : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో రోడ్లు మరియు భవనాల శాఖలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పరీక్షల తేదీలు, అలాగే స్టాఫ్ సెలక్షన్ కమిషన్ నిర్వహించే జూనియర్ ఇంజనీర్ పరీక్షల తేదీలు ఒకే రోజు రావడంతో అభ్యర్థుల నుంచి పెద్ద ఎత్తున విజ్ఞప్తులు అందాయి. నవంబర్ 6, 7 తేదీల్లో జరగాల్సిన టీజీపీఎస్సీ ఏఈ పరీక్ష తేదీలు, నవంబర్ 2 నుంచి 6 వరకు షెడ్యూల్ చేయబడిన ఎస్సెస్సీ జూనియర్ ఇంజనీర్ పరీక్ష తేదీలతో క్లాష్ అవుతున్నట్లు అభ్యర్థులు కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యను తీవ్రంగా పరిగణించిన టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం, ఎస్సెస్సీ చైర్మన్‌తో స్వయంగా మాట్లాడి అభ్యర్థుల ఇబ్బందిని పరిష్కరించేందుకు చొరవ చూపారు. ఈ పరీక్షల క్లాష్‌ను పరిష్కరించే క్రమంలో, ఎస్సెస్సీ జూనియర్ ఇంజనీర్ పరీక్ష తేదీ నవంబర్ 6, 2026గా కేటాయించబడి, టీజీపీఎస్సీ ఏఈ పరీక్ష కూడా అదే రోజు రావడం వల్ల నష్టపోతున్న అభ్యర్థుల కోసం ప్రత్యేక వెసులుబాటు కల్పించారు. నవంబర్ 6వ తేదీన ఎస్సెస్సీ జూనియర్ ఇంజనీర్ (సివిల్) పరీక్షను కలిగి ఉండి, టీజీపీఎస్సీ ఏఈ (సివిల్) పరీక్షకు కూడా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు కొన్ని నిర్దిష్ట పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. అభ్యర్థులు తమ ఎస్సెస్సీ జెఈ హాల్ టికెట్ కాపీ (నవంబర్ 6 తేదీ ఉన్నది), టీజీపీఎస్సీ ఏఈ నోటిఫికేషన్ అప్లికేషన్ కాపీ మరియు టీజీపీఎస్సీ వన్ టైమ్ రిజిస్ట్రేషన్ ఐడీలను సమర్పించాలని కమిషన్ స్పష్టం చేసింది. ఈ పత్రాలను అక్టోబర్ 30, 2026 సాయంత్రం 5 గంటలలోపు టీజీపీఎస్సీ ఆఫీస్‌లోని హెల్ప్ డెస్క్ ద్వారా లేదా ష్రవశ్రీజూటవబఎఏబిణజూబఞ.ణనీల.తిని మెయిల్ ఐడీకి పంపాలని సూచించారు. అభ్యర్థులు ఏ ఒక్కరు కూడా మంచి అవకాశాన్ని కోల్పోకూడదనే ఉద్దేశంతో పరిశీలన తర్వాత సాధ్యమైనంత వరకు నవంబర్ 7, 2026న టీజీపీఎస్సీ ఏఈ పరీక్షను రాయడానికి తగిన ఏర్పాట్లు చేయనున్నట్లు కమిషన్ అధికారికంగా వెల్లడించింది.

విద్యార్థులకు చదువుతోపాటు క్రీడాలు ప్రాముఖ్యం,

- విద్యార్థులకు క్రీడలతో మానసిక ఉలాసం,
- జోతిని వెలిగించిన, సర్పంచ్ స్రవంతి సతీష్, ఎంఈఓ నీరజ,

(సీ కే న్యూస్) చేగుంట, పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంటలో స్పోర్ట్స్ మీట్ ను జ్యోతి వెలిగించి ప్రారంభించిన మండల విద్యాధికారి నీరజ మరియు గ్రామ సర్పంచ్ స్రవంతి ఈ సందర్భంగా మండల విద్యాధికారి నీరజ మాట్లాడుతూ, ఆటలో శారీరక మానసిక వికాసానికి తోడ్పడతాయని ఆటల వల్ల నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని, క్రమశిక్షణ అలవడుతుందని, అన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి మాట్లాడుతూ విద్యార్థులు గెలుపోటములు సమానంగా స్వీకరించాలని, విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని చాటాలని, ఆటలతో ఆత్మవిశ్వాసం, ఐక్యమత్యం పెరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా పిడి శారదా మాట్లాడుతూ వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో మరియు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచినటువంటి విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానోత్సవం చేయడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్ఎం రాజేశ్వర్, ఉపాధ్యాయులు రఘుపతి సుధాకర్ రెడ్డి, రాధా, రమ సరస్వతి, రావుల వెంకటేష్, గర్దాస్ మనోహర్రావు, శ్రీనివాస్ గౌడ్, ఉమాదేవి, ఉమామహేశ్వరి సిఆర్ పి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడే మండల సర్వసభ్య సమావేశం

- ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారుల హాజరు

సీకే న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి:చిన్నంబావి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం (30–10–2026) ఉదయం 10:30 గంటలకు మండల సర్వసభ్య సమావేశం (జనరల్ బాడీ మీటింగ్) మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సుర్ణ ఆదర్శ్ గౌడ్ తెలిపారు. మండల ప్రత్యేక అధికారి అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు హాజరుకానున్నారు. మండల అభివృద్ధి, ప్రజా సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు, వివిధ శాఖల పనితీరు తదితర అంశాలపై సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉంది అని ఈ సందర్భంగా ఎంపీడీవో సుర్ణ ఆదర్శ్ గౌడ్ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులని ఈ సందర్భంగా తెలియజేశారు. సమావేశ వివరాలు: తేదీ: 30 అక్టోబర్ 2026, శుక్రవారం సమయం: ఉదయం 10:30 గంటలకు వేదిక: మండల పరిషత్ కార్యాలయం, చిన్నంబావి అధ్యక్షత: మండల ప్రత్యేక అధికారి గమనిక: సమావేశంలో చర్చించే అంశాల వివరాలు అందుబాటులో ఉంటే, వాటిని కూడా వార్తల్లో చేర్చి మరింత సమగ్రంగా రూపొందించవచ్చు.

గుంతల రోడ్డుపై వరుస ప్రమాదాలు.. అధికారులకు కనిపించని దుస్థితి!

- భగవాన్ నాయక్ తండ సమీపంలో మళ్లీ ప్రమాదం.. గుంతలను తప్పించే క్రమంలో చెట్టును ఢీకొన్న కారు
- నిన్నటిదాకా హెచ్చరికలు.. నేడు మళ్లీ అదే పరిస్థితి.. ప్రాణనష్టం జరిగితేనే స్పందిస్తారా?

సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు అక్టోబర్ 29 2026: రహదారిపై గుంతలు వాహనదారుల ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయి. గుంతలను తప్పించుకునే క్రమంలో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నా సంబంధిత అధికారుల్లో మాత్రం చలనం కనిపించడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఏన్కూరు మండలంలోని భగవాన్ నాయక్ తండ సమీపంలో తాజాగా మరో కారు ప్రమాదానికి గురికావడం రహదారి దుస్థితికి అద్దం పడుతోంది. ఒకే ప్రాంతంలో వరుసగా ప్రమాదాలు చోటుచేసుకుంటుండటం వాహనదారులను ఆందోళనకు గురిచేస్తోంది.వివరాల్లోకి వెళితే.. జగ్గయ్యపేట నుంచి భద్రాచలంలో జరిగే ఓ శుభకార్యానికి వెళ్తున్న కారు భగవాన్ నాయక్ తండ సమీపానికి చేరుకోగానే రోడ్డుపై ఉన్న గుంతలను తప్పించబోయి అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న వారికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అయితే కారు ముందు భాగం దెబ్బతింది. అదృష్టవశాత్తూ ప్రాణనష్టం జరగకపోయినా, ఈ ఘటన రహదారి భద్రతపై తీవ్ర ప్రశ్నలను లేవనెత్తుతోంది.

ఒకే చోట మళ్లీ మళ్లీ ప్రమాదాలు.. ఇంకా ఎన్నాళ్లీ నిర్లక్ష్యం?

భగవాన్ నాయక్ తండ సమీపంలో రహదారిపై గుంతల కారణంగా ప్రమాదాలు చోటుచేసుకోవడం ఇదే మొదటిసారి కాదు. గతంలోనూ ఇదే ప్రాంతంలో గుంతలను తప్పించే క్రమంలో కారు అదుపుతప్పి ప్రమాదానికి గురైన ఘటన చోటుచేసుకుంది. తాజాగా మరో కారు ప్రమాదానికి గురికావడంతో రహదారి పరిస్థితిపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

రహదారిపై గుంతలు ఉన్నాయని, వాటి కారణంగా వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిసినా వాటిని పూడ్చి రహదారిని సురక్షితంగా మార్చాల్సిన బాధ్యత ఎవరిది? నిత్యం ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు ప్రమాదకర పరిస్థితులను ఎదుర్కొంటున్నా సంబంధిత శాఖ అధికారులు ఎందుకు స్పందించడం లేదు? ప్రమాదం జరిగిన ప్రతిసారీ అదృష్టం కొద్దీ ప్రాణాలు నిలిచినా, మరోసారి అలాంటి అదృష్టమే కలిసివస్తుందని ఎలా భావించాలి?

ప్రాణనష్టం జరిగాకే మేల్కొంటారా?

రోడ్డుపై గుంతలు చిన్న సమస్యగా కనిపించవచ్చు. కానీ వాహనదారులు వేగంగా ప్రయాణిస్తున్నప్పుడు వాటిని తప్పించే ప్రయత్నం ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో గుంతలు స్పష్టంగా కనిపించకపోవడం, ఎదురుగా వాహనాలు వస్తున్నప్పుడు వాటిని తప్పించుకునే అవకాశం లేకపోవడం మరింత ప్రమాదకరంగా మారుతోంది.

ఇప్పటికైనా సంబంధిత రహదారి అధికారులు స్పందించి భగవాన్ నాయక్ తండ సమీపంలోని గుంతలను వెంటనే పూడ్చి, రహదారిని పూర్తిస్థాయిలో పరిశీలించి మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు. ప్రమాదాలు జరిగిన తర్వాత స్పందించడం కంటే, ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం అధికారుల బాధ్యత. మరో ప్రమాదం జరిగి ప్రాణనష్టం సంభవించే వరకు వేచి చూస్తారా? లేక ఇప్పటికైనా రహదారిని బాగుచేసి వాహనదారుల భద్రతకు భరోసా కల్పిస్తారా? అనేది వేచి చూడాలి.

3వ వార్డులో సీసీ రోడ్డు, అండర్ డ్రైనేజీ పనులకు శ్రీకారం,

- 30 సంవత్సరాలుగా ఎదుర్కొన్న సమస్యలకు పరిష్కారం,
- ఎట్ట కేలకు మోక్షం,
- సర్పంచ్ ప్రవంతి సతీష్,
- సర్పంచ్, వార్డ్ మెంబర్ కు కృతజ్ఞతలు తెలిపిన వార్డ్ ప్రజలు,

(సీ కే న్యూస్) చేగుంట :చేగుంట పట్టణ కేంద్రంలోని, చేగుంట గ్రామపంచాయతీ పరిధిలోని గల 3వ వార్డు మక్కరాజుపేట రోడ్డులో దాదాపు 30 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న సీసీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యకు ఎట్టకేలకు మోక్షం లభించింది; దశాబ్దాలుగా సరైన రోడ్డు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మూడో వార్డు మెంబర్ సర్పంచ్ తెలుపగా,ప్రజల సమస్యకు పరిష్కారం చూపే దిశగా మక్కరాజుపేట రోడ్డులో సీసీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ ప్రవంతి సతీష్, 3వ వార్డు సభ్యురాలు చిట్టబోయిన శ్రీమణి శ్రీనివాస్ గురువారం లాంఛనంగా ప్రారంభించారు; ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవంతి సతీష్, 3వ వార్డు సభ్యురాలు చిట్టబోయిన శ్రీమణి శ్రీనివాస్ మాట్లాడుతూ.. గత 30 ఏళ్ల _గా పెండింగ్లో ఉన్న రోడ్డు, అండర్ డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చూపే అవకాశం రావడం ఎంతో సంతోషంగా ఉందని, 30 ఏళ్లుగా జరగని అభివృద్ధిని ప్రజల సహకారంతో ముందుకు తీసుకెళ్తామని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు; అభివృద్ధి పనులకు సహకరించిన గ్రామ సర్పంచ్ ప్రవంతి సతీష్, తోటి ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ మూడవ వార్డు ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం స్పష్టమని స్పష్టం చేశారు, 30 ఏళ్ల కల సాకారం దిశగా అడుగులు పడడంతో స్థానిక వార్డు సభ్యులు ప్రజలు సంతోషం వ్యక్తపరిచారు, ఈ కార్యక్రమంలో చేగుంట సర్పంచ్ ప్రవంతి సతీష్, చేగుంట మహంకాళి ఆలయ కమిటీ చైర్మన్ సంద్రుగు సతీష్, ఉప సర్పంచ్ రఫీ, మాజీ డిసిసిబి డైరెక్టర్ వెంకటేష్, వార్డ్ మెంబర్స్ శ్రీ రమణి శ్రీనివాస్, వంశీ, శశి, హరీష్, నాగరాణి లింగం, మౌనిక మహేష్, రహీం,రవి, సుఖేందర్,యాదగిరి మహేష్, ప్రజలు పాల్గొన్నారు,

చింతకాని గ్రామపంచాయతీలోఎల్ నినో పై అవగాహన.

- సర్పంచ్ కిలారు మనోహార్ బాబు ఆధ్వర్యంలో సమావేశం.
- ఎల్ నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగుపై ఆగాహన పెంపొందించుకోవాలని వ్యవసాయ అధికారులు సూచించారు.

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ కిలారు మనోహార్ బాబు ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ ఎల్నినో ప్రభావం నేపథ్యంలో వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలని రైతులకు వివరించారు. పంటల ఎంపికలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామ సర్పంచ్ కిలారు మనోహర్ బాబు మాట్లాడుతూ గ్రామంలో నెలకొనే సమస్యలు ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొనే విధి విధానాలు రైతులు మరియు గ్రామ ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోలా ఉమారాణి, సెక్రెటరీ రమేష్ బాబు వార్డ్ మెంబెర్స్, వ్యవసాయ,విద్యుత్, రెవిన్యూ అధికారు లు,గ్రామ నాయకులు ప్రజలు సమావేశంలో పాల్గొన్నారు.

చేగుంట మండల్ సీడ్, ఫర్టిలైజర్, అధ్యక్షులుగా,అల్లం శ్రీకాంత్,

- నూతన సీడ్స్ & ఫర్టిలైజర్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక,

(సీ కే న్యూస్) చేగుంట, చేగుంటలో మండలంలో నూతనంగా ఏర్పడిన సీడ్స్ & ఫర్టిలైజర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులు: అల్లం శ్రీకాంత్, ఉపాధ్యక్షులు: మిరపకాయల మహేష్, ఆది నాగరాజు,కార్యదర్శి, గంప సంజీవ్, జాయింట్ సెక్రటరీలు, బోయిన స్వామి, ఉప్పల వెంకటేశం, క్యాషియర్, గంప, రాజు, అధ్యక్షులు శ్రీకాంత్ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందిస్తామని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో చేగుంట మండల ఫర్టిలైజర్ షాప్ యాజమాన్యం పాల్గొన్నారు,

ముఖ్యమంత్రి సహాయనిధితో నిరుపేద కుటుంబానికి అండ

- నరాల వ్యాధి చికిత్సకు రూ.2.75 లక్షల ఎల్ఓసీ మంజూరు
- బెక్కం వేణుగోపాల్ రెడ్డి చొరవతో బాధితుడికి ఆర్థిక భరోసా

సీకే న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి: చిన్నంబావి మండలం పరిధిలోని అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన మేకల రేణు కుమార్ తండ్రి నాగ మద్దిలేటి కొంత కాలంగా తీవ్ర నరాల సంబంధిత సమస్యతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్యం కోసం నిమ్స్ వైద్యులను సంప్రదించగా, వైద్య పరీక్షల అనంతరం శస్త్రచికిత్స అవసరమని వైద్యులు సూచించారు. అయితే, శస్త్రచికిత్సకు అయ్యే ఖర్చును భరించే ఆర్థిక స్తోమత లేక కుటుంబ సభ్యులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయాన్ని గుర్తించిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బెక్కం వేణుగోపాల్ రెడ్డి చొరవ తీసుకొని, బాధితుడి కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా రూ. 2 లక్షల 75 వేల విలువైన ఎల్ఓసీ (ఎల్ఓసి) మంజూరయ్యేలా కృషి చేశారు. ఆపదలో ఉన్న కుటుంబానికి ఆర్థిక చేయూత తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న తమ కుటుంబ సభ్యుడి చికిత్సకు ఆర్థిక సహాయం అందేలా కృషి చేసిన బెక్కం వేణుగోపాల్ రెడ్డికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం అందించిన ముఖ్యమంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పేద కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం తగ్గించి, మెరుగైన వైద్యం పొందేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.

కబ్జా కోరల్లో మిర్యాలగూడ మండల చెరువులు!

క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కరువు.. పట్టించుకోని అధికారులెవరు?

న్యూస్ / అక్టోబర్ 29/మిర్యాలగూడ గ్రామీణ ప్రాంతాల్లో సాగునీటికి, భూగర్భ జలాల పెంపుదలకు కీలకంగా నిలిచే చెరువులు నేడు ఆక్రమణల ముప్పును ఎదుర్కొంటున్నాయనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. మిర్యాలగూడ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో చెరువుల పరిరక్షణ, ఎఫ్‌టీఎల్ పరిధి, చెరువు శిఖం భూములు, తూములు, అలుగులు, కాలువల స్థితిగతులపై సమగ్ర పరిశీలన చేపట్టాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

ఆక్రమణలపై నిఘా ఏది?

చెరువుల పరిధిలోని ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయా? చెరువు కట్టలు, కాలువలు దెబ్బతింటున్నాయా? నీటి ప్రవాహ మార్గాలకు అడ్డంకులు ఏర్పడుతున్నాయా? అనే అంశాలపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలి వాస్తవాలను వెలికితీయాల్సి ఉంది. అయితే గ్రామాల వారీగా చెరువుల పరిస్థితిని పరిశీలించి, ఆక్రమణలు ఉంటే గుర్తించి, నివారణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రికార్డుల్లోనే పరిరక్షణనా?

చెరువుల సర్వే నంబర్లు, విస్తీర్ణం, ఎఫ్‌టీఎల్ హద్దులు, శిఖం భూముల వివరాలు, గతంలో చేపట్టిన మరమ్మతులు, అభివృద్ధి పనులు, వాటి వ్యయాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించాల్సిన అవసరం ఉంది. క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులకు అధికారిక రికార్డులకు మధ్య తేడాలున్నాయా అనే అంశంపైనా విచారణ జరగాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

రైతులకు నష్టం జరిగే ప్రమాదం

చెరువుల నీటి నిల్వ సామర్థ్యం తగ్గడం, కాలువలు పూడిపోవడం, నీటి ప్రవాహానికి ఆటంకాలు ఏర్పడటం వల్ల సాగునీటి లభ్యతపై ప్రభావం పడే అవకాశం ఉంది. వర్షాకాలంలో నీరు సక్రమంగా చేరకపోవడం, చెరువుల పూర్తి సామర్థ్యాన్ని వినియోగించుకోలేకపోవడం వంటి సమస్యలను నివారించేందుకు ముందస్తు చర్యలు అవసరం.

చింతకాని ని కరువు మండలంగా ప్రకటించాలి...

- సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు.
- రేషన్ బియ్యంతో పాటు 12 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలి
- ఎమ్మార్వో కరుణశ్రీకి సీపీఎం నాయకుల వినతి

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. చింతకాని మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని, రేషన్ బియ్యంతో పాటు 12 రకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలని కోరుతూ సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఎమ్మార్వో కరుణశ్రీకి వినతిపత్రం అందజేశారు. మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు మాట్లాడుతూ. చింతకాని మండలంలో కరువు పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని తక్షణమే కరువు మండలంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉప ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతంలో చింతకాని మండలాన్ని కరువు మండలంగా ప్రకటించకపోవడం దురదృష్టకరమని వారు పేర్కొన్నారు. కరువు ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ఉపశమనం కల్పించేందుకు రేషన్ బియ్యంతో పాటు 12 రకాల నిత్యావసర సరుకులు అందించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి దేశబోయిన ఉపేందర్, సీనియర్ నాయకులు వత్సవాయి జానకిరాముడు,

యజ్ఞనారాయణ, రౌతు అప్పారావు, మండల, డివిజన్ కమిటీ సభ్యులు కాటబత్తిని వీరబాబు, ఓబినబోయిన అచ్చయ్య, లింగం కోటి, గడ్డం కోటేశ్వరరావు, బండి నరేష్ తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కేటీఆర్ రైతు గర్జన సభ ఈనెల 1వ తేదీన సభ ఏర్పాట్లకు శంకుస్థాపన

- ఆదిలాబాద్ జిల్లా గులాబీ మయం కాబోతుంది - ఎమ్మెల్యే అనిల్ జాదవ్

సికె.న్యూస్. ప్రతినిధి. ఆదిలాబాద్ రాష్ట్రంలో రైతులు ఇబ్బందులతో చేసుకుంటున్న ఆత్మహత్యలను ఆపాలని రైతులకు భరోసా కల్పించడానికి ఆదిలాబాద్ జిల్లా కేంద్రం నుండి మొట్ట మొదటగా నవంబర్ 1వ తేదీన నిర్వహిస్తున్న రైతు గర్జన సభ ఏర్పాట్లకు గురువారం మాజీ మంత్రి జోగు రామన్న, మాజీ విప్ బాల్క సుమన్, యువ నాయకులు భార్గవ దేశ్ పాండే గార్లతో కలిసి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ... రైతులు, ప్రజలు స్వచ్ఛందంగా కేటీఆర్ గారి రైతు గర్జన సభకు హాజరవుతామని తెలుపుతున్నారని అన్నారు. నవంబర్ 1వ తేదీన ఆదిలాబాద్ జిల్లా గులాబీ మయం కాబోతున్నదని ఇప్పటికే తెలిసిపోతుందన్నారు. కేసీఆర్ గారికి ప్రజలు బ్రహ్మరథం పెట్టె రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. బోథ్ నియోజకవర్గం నుండి భారీ ఎత్తున కేటీఆర్ గారి సభకు రాబోతున్నామని తెలిపారు.ు

వృద్ధురాలుపై కోతుల దాడి,

- కాలును కోరకడంతో తీవ్రమైన గాయం,
- కోతుల కుక్కల బెడద నుంచి కాపాడాలి, కాలనీ వాసుల విజ్ఞప్తి,

(సీ కే న్యూస్) చేగుంట: కోతుల కుక్కల విహారంతో ప్రజలు భయందోళనలకు గురి, చేగుంట పట్టణంలోని 14 వార్డు ఎన్జీవోస్ కాలనీలో కోతుల బెడద తీవ్ర ఉగ్రరూపం దాల్చడంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు; గురువారం నాడు ఎన్జీవోస్ కాలనీకి చెందిన అన్నం శివమ్మ అనే మహిళపై కోతులు ఒకేసారి గుంపుగా వచ్చి దాడి చేసినాయి, ఆమె కాలును తీవ్రంగా కొరకడంతో తీవ్ర గాయమైంది; గమనించిన కుటుంబ సభ్యులు, వెంటనే ఆమెను మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు; కాగా కాలనీలో గత కొంతకాలంగా కోతులతో పాటు వీధి కుక్కల సంచారం విపరీతంగా పెరిగిపోయిందని, రోడ్లపై నడవాలంటేనే ప్రజలు మహిళలు, ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు వణికిపోతున్నారని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు; గ్రామపంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి కాలనీలో స్వైరవిహారం చేస్తున్న కోతులు, వీధి కుక్కలను పట్టుకుని ప్రజలకు రక్షణ కల్పించాలని కాలనీవాసులు అధికారులకు విజ్ఞప్తి చేశారు,

తుపాన్ కారణంగా పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి

పోకల వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు

గరిడేపల్లి సికె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు బంగాళాఖాతంలో ఏర్పడిన పెనుతుపాన్ వలన,వరి పంట చేతికి వచ్చే సమయం లో, భారీ వర్షాలు, తీవ్రమైన గాలి వలన వరిపొలాలు మొత్తం పడిపోయి,రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయివున్నారని, ప్రభుత్వం వెంటనే అధికారులతో సర్వే చేయించి,నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం అందించి రైతులను ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు.
గరిడేపల్లి మండలం గానుగు బండ గ్రామంలో తుఫాన్ కారణంగా నష్టపోయిన వరి పంటలను రైతులతో కలిసి ఈ రోజు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ నియో కారణం గా వాతావరణం లో మార్పులు వచ్చి సాగునీటి కోసం, కరెంట్ కోసం రైతులు ఇబ్బందులను ఎదుర్కొని, ఆరుగాలం కష్టపడి చెమటోడ్చి,వ్యవసాయ పెట్టుబడులకు పైసలు లేక, వడ్డీలకు అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి పంట పండించుకొని, ఇంకో 15 రోజులలో పంట చేతికి వస్తుందనే తరుణంలో అనుకోకుండా,తుపాన్ వలన వర్షాలు పడటం వలన గరిడేపల్లి మండలంలోని,అన్ని గ్రామాలలో వరి పంటలు నేలకొరిగి క్రింద పడినాయని ఆయన అన్నారు.
గాలికి వానకు పంట మొత్తం కింద పడటం వలన రైతులు దిక్కు తోచని పరిస్థితుల్లో ఉన్నారని, పెట్టిన పెట్టుబడులు

కూడా చేతికి రావనే బాధలో రైతులు ఉన్నారని,ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన అధికారులతో సర్వే చేయించి నష్టపోయిన పంట వివరాలను సేకరించి,పంట నష్టపోయిన రైతులను ఆదుకొని, ప్రభుత్వం రైతులకు తామున్నామనే భరోసా కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య రైతు సంఘం నాయకులు కట్టా నర్సింహారావు, పంగ గోవిందు చిక్కుళ్ళ సైదులు పోకల ఆంజనేయులు మెండే వెంకన్న ఈద సైదులు ఈశ్వర చారి తదితరులు పాల్గొన్నారు.

బల్లి పెద్ద వీరయ్య దశదిన కర్మలో పాల్గొన్న ప్రముఖులు

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. తిర్లాపురం గ్రామంలో బల్లి పెద్ద వీరయ్య దశదిన కర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, బంధుమిత్రులు పాల్గొని పెద్ద వీరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పెద్ద వీరయ్య మృతి కుటుంబ సభ్యులకు తీరని లోటని పేర్కొన్నారు. ఆయన జ్ఞాపకాలను స్మరించుకుంటూ నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో అంబటి శాంతయ్య, గడ్డం రమణ, బల్లి వీరయ్య, వేముల మాధవరావు, తోటకూరి వెంకట నరసయ్య, వంకలపాటి

సత్యం, కొమ్మినేని వెంకటేశ్వర్లు, సామినేని అప్పారావు , గడ్డం విజయ్ ,తదితరులు పాల్గొన్నారు.

వర్షపునీటిని,ఒడిసిపట్టి, భూగర్భ జలాలను,పెంచుకుందాం

గూడూరు గ్రామంలో ఇంటింటికి ఇంకుడుగుంతలు నిర్మించుకుందాం

నీటిని వృధా పోనీయకుండా ఇంకుడు గుంతలు నిర్మిస్తున్న గ్రామ సర్పంచ్ దయానంద గుప్తా

ఇంకుడు గుంతలు నిర్మించుకుందాం . నీటిని అభివృద్ధి పరచుకుందాం

ముఖ్య అతిథిగా ఎంపీ ఓ స్వాతి దయానంద్ గుప్తా ఆధ్వర్యంలో

షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 29 : రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం గూడూరు గ్రామ సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా ఆధ్వర్యంలో ఇంటింటికి ఇంకుడు గుంత నిర్మించుకుందాం వర్షపు నీటిని ఒడిసి పట్టి భూగర్భ జలాలను పెంపొందించేందుకు కొత్తూరు మండలం గూడూరు గ్రామంలో ఇంకుడు గుంతలు నిర్మాణంలో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వర్షపు నీరు వృధా ప్రవహించకుండా ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి ఇంకెలా చర్యలు తీసుకోవడం ద్వారా భూగర్భ జలమటానికి పెంచుకోవచ్చని గ్రామ సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా అన్నారు గ్రామంలో ప్రతి ఇంటి పరిసరాల్లో ఖాళీ ప్రదేశాల్లో ఇంకుడు గుంతనులను ఏర్పాటు చేసుకోవడం వల్ల భవిష్యత్తులో నీటి ఎద్దడిని తగ్గించేందుకు అవకాశం ఉంటుందని సర్పంచ్ కొనియాడారు వర్షపు నీటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా అని గ్రామ సర్పంచ్ ప్రజలకు తెలియజేసినారూ ఇంకుడు గుంతలు నిర్మాణంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కొత్తూర్ ఎం పీ ఓ స్వాతి గ్రామ కార్యదర్శి దీపిక ఉప సర్పంచ్ మీసాల ఆరోగ్యం వార్డు సభ్యులు పెండ్లి మడుగు అరవింద్ గౌడ్ మైలారం దేవేందర్ గట్టు చంద్రయ్య గేట్ యాదయ్య డీలర్ రాజ్ కుమ్మరి యాదయ్య గుండు కుమార్ మున్నూరు పద్మారావు రామచంద్రి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

ఫ్రెషర్స్ డే వేడుకల్లో పాల్గొన్న గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు

- విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి
- 24 గంటల్లోనే మా పాఠశాలలో నీటి సమస్యను తీర్చారు ఎమ్మెల్యే గారు - విద్యార్థినిలు

సికె.న్యూస్. ప్రతినిధి. ఆదిలాబాద్: బోథ్ మండల కేంద్రంలో గల తెలంగాణ మోడల్ స్కూల్ లో నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలకు ముఖ్యఅతిథిగా గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు హాజరయ్యారు. పాఠశాలకు విచేస్తున్న ఎమ్మెల్యే గారికి విద్యార్థినీలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు మాట్లాడుతూ... విద్యార్థులు అన్ని చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. పాఠశాలలో గల సమస్యలను 9వ తరగతి విద్యార్థినిలు అందించగా వారికి సానుకూలంగా స్పందించారు. క్రీడల కొరకు గ్రౌండ్ లో కావాలన్న గ్రావెల్ కచ్చితంగా వెయిస్తామన్నారు. అదేవిధంగా లైట్ల సమస్య ఉందని తెలిపారు కచ్చితంగా తక్షణమే వాటి సమస్యను తీర్చుతామన్నారు. అదేవిధంగా ఎప్పుడూ ఏ అవరం ఉన్న నేనున్నా అండగా అని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ విద్యార్థినిలకు భరోసా కల్పించారు. నియోజకవర్గ కేంద్రంలో ఉన్న మోడల్ స్కూల్ పాఠశాలకు మరింత గొప్ప పేరును తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. మోడల్ స్కూల్ ను ప్రైమరీ మోడల్ స్కూల్ గా మార్చాలని రెండు రోజుల క్రితమే విద్యాశాఖ కార్యదర్శిని కలవడం జరిగిందన్నారు. త్వరలోనే ప్రైమరీ మోడల్ స్కూల్ గా మార్చి విద్యార్థులకు విద్య సేవాలందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, సర్పంచులు రాజు రెడ్డి, రూప్చంద్, సంజయ్, బాబులాల్, ఎలుక రాజు, నాయకులు పట్టణ అధ్యక్షులు అల్లకొండ ప్రశాంత్, యూత్ అధ్యక్షులు ప్రవీణ్, నాయకులు రాకేష్ రెడ్డి, సంజీవ్, రమణ గౌడ్, గంగమల్లు తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణ పనులను పరిశీలించిన గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు

సికె.న్యూస్.బోథ్: బోథ్ ఎక్స్ రోడ్డు వద్ద ప్రయాణికుల సౌకర్యార్థం నూతనంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నిర్మిస్తున్న మరుగుదొడ్ల (సులబ్ కాంప్లెక్స్) పనులను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. త్వరలోనే ప్రయాణికులకు మరుగుదొడ్లు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రయాణికుల కొరకు ఇటీవలే హైమాస్ లైట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, ప్రీతం రెడ్డి, ఉప సర్పంచ్ గులాబ్, దేవేందర్ రెడ్డి, వెంకట్రావు, సుజీల్, గాడ్గే సుభాష్ తదితరులు పాల్గొన్నారు

పేదల సొంతింటి కల నా సహకార లక్ష్యం సర్పంచ్ గుండు రామంజిగౌడ్

- గ్రామ సర్పంచ్ సూర్యపేట జిల్లా సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు గుండు రామంజిగౌడ్

గరిడేపల్లి సీకే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు మండల పరిధిలో ఉన్న రాయినిగూడెం గ్రామములో ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న రాయనిగూడెం గ్రామ సర్పంచ్ సూర్యాపేట జిల్లా సర్పంచ్లు ఫోరం అధ్యక్షులు గుండు రామాంజిగౌడ్ ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారుపేదల సొంతింటి కలను సహకారం చేసిన తెలంగాణ ప్రభుత్వం ప్రతి పేద వాడి సొంతింటి కల నెరవేరాలి గరిడపల్లి మండలం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ ఇండ్ల పతకంలో భాగంగా లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పేద మధ్యతరగతి కుటుంబాలకు సొంత ఇంటి కల నిజం చేస్తూ ప్రతి ఒక్కరికి గౌరవపదమైన నివాసం కల్పించాలని లక్ష్యంతో ప్రజా ప్రభుత్వ చేపడుతున్న ఈ పథకం ఎంతో మందికి నిరుపేద కుటుంబాలు కొత్త ఆశలు నింపుతుంది ఈ కార్యక్రమంలో సెక్రటరీ సునీత మాజీ ఎంపిటిసి బాలుదూరి సందీప్ గ్రామ శాఖ అధ్యక్షుడు శంభయ్య రాష్ట్ర డీలర్ల సెక్రటరీ గుండు గురవయ్య యూత్ నాయకులు గండు నరేష్ గుండు నరసింహ పట్టాలు పొందిన లబ్ధిదారులు గుండు స్వప్న గుండు ఉష దార ధనమ్మ మేకపోతుల విజయలక్ష్మి గుడి గుంట్ల ధనమ్మ పోలగాని రమణ పగిళ్ల మహేంద్రా సురగాని నాగమ్మ అమరారపు సువాసిని గంట పుష్పలత కడప అంజమ్మ మాచర్ల భద్రమ్మ కడప సువార్త వాడపల్లి నాగమ్మ ఆలేటి మల్సరు గ్రామ పెద్దలు అధికారులు తదితరులు పాల్గొన్నారు

రూత్ సంకల్పం ఎందరికో స్ఫూర్తిదాయకం హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్

- వివక్షను జయించి ఎమర్జెన్సీ మెడిసిన్‌లో ఎండీ పూర్తిచేసిన దేశంలోనే తొలి ట్రాన్స్ మహిళగా ఘనత
- పేదరికం నుంచి వైద్యరంగంలో చరిత్ర సృష్టించిన రూత్ జాన్ పాల్

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం : పేదరికం , సామాజిక వివక్షను అధిగమించి వైద్యరంగంలో అరుదైన ఘనత సాధించిన ఖమ్మం నగరం రమణగుట్టకు చెందిన డాక్టర్ కొయ్యల రూత్ జాన్ పాల్ జీవన ప్రస్థానం అందరికీ స్ఫూర్తిదాయకమని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ఐపీఎస్ కొనియాడారు . 58వ డివిజన్‌కు చెందిన రూత్ జాన్ పాల్ నిరుపేద దళిత కుటుంబంలో జన్మించి , ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ పట్టుదలతో చదువుకుని ఎమర్జెన్సీ మెడిసిన్‌లో ఎండీ పూర్తి చేయడం అభినందనీయమన్నారు . దేశంలోనే ఈ ఘనత సాధించిన తొలి ట్రాన్స్ మహిళగా ఆమె నిలిచారని పేర్కొన్నారు . ఒకప్పుడు వ్యవసాయ కూలీగా పనిచేస్తూ వివక్షను ఎదుర్కొన్న ఆమె , న్యాయపోరాటం చేస్తూ తన లక్ష్యాన్ని చేరుకోవడం అసాధారణ విజయమన్నారు . ప్రస్తుతం సనత్‌నగర్ ఈఎస్ఐ ఆసుపత్రి అత్యవసర విభాగంలో వైద్యురాలిగా సేవలందిస్తూ ఎంతోమంది ప్రాణాలను కాపాడుతున్నారని తెలిపారు . అడ్డంకులు ఎన్ని ఎదురైనా ఆత్మవిశ్వాసం , పట్టుదలతో ముందుకు సాగితే అసాధ్యాన్ని సుసాధ్యం చేయవచ్చని రూత్ జాన్ పాల్ నిరూపించారని సజ్జనార్ ప్రశంసించారు . ఆమె భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని , మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు .

పట్టభద్రులంతా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

- నవంబర్ 6 చివరి తేదీ -- తక్కెళ్లపల్లి రవీందర్ రావు

సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం: గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి పట్టభద్రుడు తమ ఓటు హక్కును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఖమ్మం నియోజకవర్గ ఇన్‌చార్జ్ తక్కెళ్లపల్లి రవీందర్ రావు పిలుపునిచ్చారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉద్యోగులు, పట్టభద్రులను కలిసి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఓటర్ నమోదు ప్రక్రియకు నవంబర్ 6వ తేదీ చివరి గడువు ఉన్నందున, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఎలాంటి ఆలస్యం చేయకుండా తమ ఓటును నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

గతంలో ఖమ్మం నియోజకవర్గ పరిధిలో సుమారు 28,500 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారని, ప్రస్తుతం ప్రభుత్వ లెక్కల ప్రకారం సుమారు 20 వేల మంది ఆన్‌లైన్‌లో ఓటు నమోదు చేసుకున్నట్లు సమాచారం ఉందని రవీందర్ రావు తెలిపారు.

అయితే గతంలో ఉన్న ఓటర్లతో పాటు కొత్తగా అర్హత పొందిన పట్టభద్రులను కలుపుకుంటే ఖమ్మం నియోజకవర్గంలో 50 వేలకుపైగా గ్రాడ్యుయేట్ ఓట్లు నమోదయ్యే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. అందువల్ల అర్హత ఉన్న ప్రతి పట్టభద్రుడు తమ ఓటును నమోదు చేసుకోవడంతో పాటు తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఉద్యోగులు, సహచరులకు కూడా ఈ విషయంపై అవగాహన కల్పించాలని కోరారు.

"ఓటు హక్కు మన ప్రజాస్వామ్య హక్కు. అర్హత ఉన్న ప్రతి పట్టభద్రుడు తన ఓటును నమోదు చేసుకోవాలి. నవంబర్ 6వ తేదీ చివరి గడువు కాబట్టి చివరి రోజు వరకు వేచి ఉండకుండా వీలైనంత త్వరగా నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలి" అని తక్కెళ్లపల్లి రవీందర్ రావు అన్నారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, మాజీ లైబ్రరీ చైర్మన్ ఖమర్, మాజీ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బూల్, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళీప్రసాద్, మాజీ కార్పొరేటర్ ఊట్కూరి రవికాంత్, గౌరినాద్,వీరేష్ గౌడ్,తాళ్ళూరి సంతోష్,కోడి వీరబాబు ,పోలెపొంగు వెంకట్,గుంటి రాజు, తదితర బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మధిరలో సతీష్ ఫ్యాన్సీ & జనరల్ స్టోర్స్ ప్రారంభం

- స్టోర్స్ ని ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం

మధిర అక్టోబర్ 29(సికె న్యూస్)మధిర పట్టణంలోని వర్తక సంఘం ఎదురుగా,వినాయకుడి గుడి ఎదురు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన సతీష్ ఫ్యాన్సీ & జనరల్ స్టోర్స్, న్యూ 5జి సూపర్ మార్కెట్'ను గురువారం మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త కోనా జనార్ధన్ రావు,మున్సిపల్ వైస్ చైర్మన్ కోనా ధనికుమార్ పాల్గొన్నారు.ఈ సూపర్ మార్కెట్‌లో కిరాణా,ఫ్యాన్సీ,స్టేషనరీ, కాస్మెటిక్స్ తదితర అన్ని రకాల వస్తువులు ఒకే చోట లభిస్తాయని నిర్వాహకులు ఎ. సతీష్ తెలిపారు.ఈ ప్రారంభోత్సవంలో స్థానిక వ్యాపారులు,పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

కృష్ణా నది ముంపు భూముల వేలంపై సమగ్ర విచారణ చేపట్టాలి

- కృష్ణానది పరివాహక రెండు- మూడు గ్రామాలలో హోరాహోరీ వేలం
- జిల్లా, మండల, అధికారుల పర్యవేక్షణ ఏది
- లక్షలలో వేలం కోట్లలో లాభాలు

సీకే న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి చిన్నంబావి మండల పరిధిలోని కృష్ణా నది పరివాహక ప్రాంతంలో శ్రీశైలం ప్రాజెక్టు ముంపు భూముల వినియోగంపై వివాదం నెలకొంటోంది. గత కొన్ని సంవత్సరాలుగా కృష్ణానది నీళ్లు ఎండిపోయిన తర్వాత అక్కడ మొలిచే గడ్డికి గ్రామాల్లో ఉన్న గోర్లు పశువులు అక్కడికి వెళ్లి మేత (గడ్డి)ని మేతగా మేపుకోవడానిక ఆధారపడి ప్రాంతాలకు వచ్చి గడ్డి మేపుకొని గొర్రెలను, మేకలను, పశు వులను, జీవనోపాధి కొనసాగించే వారు గొల్ల కురుమలు. అలాంటి జీవనోపాధిపై పుట్టకొడుతూ కొంత మంది గ్రామ పెద్దలమని చెప్పుకుంటూ అనధికారికంగా ఆ కృష్ణా నది లోతట్టు పరివాహక ప్రాంతాలను వేలం వేస్తూ డబ్బులు వసూలు చేయడం జరుగుతుంది. ఈ గ్రామ పెద్దలు లీడర్ల ముసుగులో గ్రామాభివృద్ధి పేరుతో కొన్ని గ్రామాల్లో రైతు కమిటీలు అని చెప్పుకుంటూ ఈ భూములను అనధికారికంగా వేలం వేస్తూ లక్షల రూపాయలు వసూలు చేస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో భూమి లేని నిరుపేద కుటుంబాలకు సాగు చేసుకునే అవకాశం దూరమవుతోందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

కరువు కోరల్లో పేదలు సాగుకు దూరమవుతున్న నిరుపేద కుటుంబాలు!

ప్రస్తుతం కరువు ప్రభావంతో గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం సంక్షోభంలో పడింది. మరోవైపు భూమిలేని పేద కుటుంబాలు ఉపాధి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో కృష్ణా నది పరివాహక ప్రాంతంలోని ముంపు భూములు పేదలకు జీవనాధారంగా మారాల్సి ఉండగా, వేలం ద్వారా సాగు హక్కులు పొందే పరిస్థితి ఏర్పడుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గొర్రెలు మేకలు, పశువులకు మేత గడ్డి ఎక్కడ

ఎలినో ప్రభావంతో వర్షాలు లేక జంతువులకు ఆహారం దొరకక నానా అవస్థలు పడుతున్నారు. కృష్ణానది నీరు ఎండిపోయిన తర్వాత కృష్ణానది పరివాహ ప్రాంతాలకు సంబంధించిన గొర్రెలు, పశువులు మేకలు కృష్ణానది లోతట్టు ప్రాంతంలో మొలిచే గడ్డి పై ఆధారపడి గొల్ల కురుమలు జీవనోపాధి పొందేవారు. అలాంటి వాటిపై అనాధికారికంగా కృష్ణ నది లోతట్టు ప్రాంతాన్ని రైతు కమిటీల పేరుతో రాజకీయ నాయకుల ముసుగులో గ్రామ అభివృద్ధి పేరుతో అక్రమ వేలం వేస్తూ లక్షల్లో డబ్బులు వసూలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

వేలంలో అధిక మొత్తాలు చెల్లించగలిగిన వారికే భూములు దక్కితే,

ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు సాగుకు దూరమయ్యే ప్రమాదం ఉందని వారు ఆందోళన చెందుతున్నారు. గ్రామాభివృద్ధి పేరుతో వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నిధులకు సంబంధించి పారదర్శకత పాటిస్తున్నారా ఆ మొత్తాలను ఏ పనులకు ఖర్చు చేస్తున్నారు, అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

ముంపు భూములపై అధికారం ఎవరిది

శ్రీశైలం ప్రాజెక్టు ముంపు భూములను వేలం వేసే అధికారం ఆయా కమిటీలకు ఉందా, భూముల కేటాయింపునకు సంబంధించి ప్రభుత్వ నిబంధనలు ఏమిటి, వేలం ద్వారా వసూలు చేస్తున్న మొత్తాలకు అధికారిక అనుమతులు ఉన్నాయా, అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో సంబంధిత రెవెన్యూ, నీటిపారుదల శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి, భూముల స్వరూపం, యాజమాన్య హక్కులు, ప్రస్తుత వినియోగం, వేలం నిర్వహణకు సంబంధించిన వివరాలను పరిశీలన చేయల్సిన అవసరం ఉంది.

నిరుపేదలకు న్యాయం చేయాలి.. అధికారుల విచారణ తప్పనిసరి!

ముంపు భూముల వినియోగంలో అక్రమాలు జరిగినట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, గ్రామాభివృద్ధి పేరుతో వసూలు చేసిన నిధులపై లెక్కలు వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు. భూమి లేని నిరుపేద కుటుంబాలకు సాగు అవకాశాలు కల్పించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. కరువు సమయంలో పేదలకు అండగా నిలవాల్సిన వ్యవస్థలు వారిని సాగుకు దూరం చేస్తున్నాయనే ఆరోపణలపై ప్రభుత్వం స్పందించాలి. ముంపు భూముల వేలం వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలి. నిరు పేదలకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలి.

మధిర వాసవి ఆలయంలో కార్తీక ఏకాదశి వేళ భక్తిప్రపత్తులతో దీపలక్ష్మి పూజ కార్యక్రమం. 108 మంది మహిళలకే అవకాశం.

మధిర అక్టోబర్ 29(సికె న్యూస్)మధిర పట్టణంలోని శ్రీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని నవంబర్ 20వ తేదీన 108 మంది మహిళలతో దీపలక్ష్మి పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కార్తీక మాస ఏకాదశి పర్వదినాన్ని ఆధ్యాత్మిక శోభతో జరుపుకునేలా నిర్వహించనున్న ఈ విశేష పూజలో పాల్గొనదలచిన మహిళలు దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ శ్రీనివాసులు శేషాచార్యులు , వారి ధర్మపత్ని నీలిమ , శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం కమిటీ సభ్యుల వద్ద తమ పేర్లను తెలియజేసి నమోదు చేసుకోవాలని ఆలయ నిర్వాహకులు కోరుతున్నారు. ఈ పూజా కార్యక్రమంలో 108 మంది మహిళలకు మాత్రమే అవకాశం ఉండటంతో ఆసక్తి గల భక్తురాళ్లు ముందుగానే తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. దీపాల వెలుగుల్లో అమ్మవారి అనుగ్రహాన్ని పొందే ఈ పవిత్ర పూజలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన వలసిందిగా కోరారు

కొత్తూరులో కన్న కూతురిని హతమార్చిన తల్లి అరెస్ట్!

- షాద్‌నగర్ జోన్ డీసీపీ సి. శిరీష రాఘువేంద్ర వెల్లడి
- ఆత్మహత్యగా చిత్రించే ప్రయత్నం.. పోస్టుమార్టం నివేదికతో వెలుగులోకి వచ్చిన అసలు విషయం

షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 28: రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పరిధిలోని కన్న కూతురి మరణం తొలుత ఆత్మహత్యగా భావించినప్పటికీ, పోలీసుల లోతైన దర్యాప్తు, పోస్టుమార్టం నివేదికతో ఈ ఘటన హత్యగా మారింది.

షాద్‌నగర్ జోన్ డీసీపీ సి. శిరీష రాఘువేంద్ర తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా కొత్తూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో 14 ఏళ్ల బాలిక సువర్ణ అలియాస్ లవ్లీ మృతి కేసులో ఆమె తల్లి ముయ్యాది విజయలక్ష్మి (34)ను పోలీసులు అరెస్ట్ చేశారు. మొబైల్ ఫోన్ అధికంగా ఉపయోగించడం, మాట వినడం లేదనే కారణాలతో తల్లీకూతుళ్ల మధ్య తరచూ గొడవలు జరిగేవని పోలీసుల దర్యాప్తులో వెల్లడైనట్లు ప్రెస్‌నోట్‌లో పేర్కొన్నారు.

కొత్తూరులోని హనుమాన్ టెంపుల్ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ ముయ్యాది రాజు కుమార్తె సువర్ణ అలియాస్ లవ్లీ స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతోంది. ఈ నెల 27న ఇంట్లో బాలిక ఉరివేసుకున్న స్థితిలో కనిపించడంతో కుటుంబ సభ్యులు తొలుత కొత్తూరులోని ఆసుపత్రికి, అనంతరం వైద్యుల సూచన మేరకు షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే బాలిక మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీనిపై మొదట అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన కొత్తూరు పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి ఆధారాలు సేకరించారు. మృతదేహానికి ఉస్మానియా ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించగా, గొంతు నులిమివేయడం వల్ల మరణించినట్లు సూచించే వైద్య నివేదిక వెలువడిందని పోలీసులు తెలిపారు. దీంతో కేసును హత్య కేసుగా మార్చి దర్యాప్తు వేగవంతం చేశారు.

గొంతు నులిమి.. ఆత్మహత్యగా చిత్రించే యత్నం?

పోలీసుల దర్యాప్తు ప్రకారం, అక్టోబర్ 27న సాయంత్రం సుమారు 5.30 గంటలకు ఇంట్లో తల్లీకూతుళ్ల మధ్య మరోసారి గొడవ జరిగినట్లు వెల్లడైంది. ఈ క్రమంలో ఆగ్రహానికి గురైన విజయలక్ష్మి బాలిక గొంతును రెండు చేతులతో నులిమినట్లు, దీంతో ఆమె మరణించినట్లు పోలీసులు ఆరోపిస్తున్నారు. అనంతరం ఘటనను ఆత్మహత్యగా చూపించేందుకు బాలిక మెడకు చీర కట్టి ఉరివేసుకున్నట్లుగా కనిపించేలా చేసినట్లు దర్యాప్తులో వెల్లడైందని పేర్కొన్నారు. ఆ తర్వాత కూరగాయలు కొనుగోలు చేయడానికి బయటకు వెళ్లి, తిరిగి వచ్చాక కుమార్తె ఆత్మహత్య చేసుకుందని కేకలు వేసినట్లు పోలీసులు తెలిపారు.

పోస్టుమార్టం నివేదికతో మలుపు.. తల్లి అరెస్ట్

కేసు దర్యాప్తులో సేకరించిన వైద్య నివేదిక, ఇతర ఆధారాల ఆధారంగా పోలీసులు అనుమానితురాలిని విచారించారు. విచారణలో నిందితురాలు ఘటనకు సంబంధించిన విషయాలను వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. ఆమెకు చెందిన మొబైల్ ఫోన్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటివరకు సేకరించిన ఆధారాల మేరకు అక్టోబర్ 29న విజయలక్ష్మిని అరెస్ట్ చేసి, వైద్య పరీక్షల అనంతరం న్యాయస్థానంలో హాజరుపరిచి న్యాయ రిమాండ్‌కు తరలించేందుకు చర్యలు చేపట్టారు. షాద్‌నగర్ జోన్ డీసీపీ సి. శిరీష రాఘువేంద్ర, షాద్‌నగర్ డివిజన్ ఏసీపీ పి. లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో కొత్తూరు పోలీసులు ఈ కేసును దర్యాప్తు చేశారు.

మధిరపట్టభద్రులఓట్లు నమోదు కోసం పట్టణం లో విస్తృతంగా ప్రచారం చేసిన లింగాల.

మధిర అక్టోబర్29(సికె న్యూస్)ప్రతినిధి పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకొని ప్రజా వ్యతిరేక కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని ఈరోజు మధిర పట్టణంలో పలు ఆఫీసులు విద్యాసంస్థలు పర్యటించి విజ్ఞప్తి చేసిన జడ్పీ మాజీ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గం ఇన్చార్జి శ్రీ లింగాల.కమల్ రాజు .పట్టభద్రులు ఓటు నమోదు విషయంలో నిర్లక్ష్యం వహించకుండా ఓటు నమోదు చేసుకోవాలని కోరారు యంపిడిఒ యం ఆర్ఒ కోర్టు విద్యాసంస్థలు విస్తృతంగా ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు పల్లపోతుల.వెంకటేశ్వరరావు అరిగె.శ్రీనివాస రావు కౌన్సిలర్ వైవి అప్పారావు వంకాయలపాటి.నాగేశ్వరరావు ఐలూరి ఉమామహేశ్వర రెడ్డి ఆళ్ల నాగబాబు పెద్దపుడి సుధాకర్ (చంటి)తదితరులు పాల్గొన్నారు.

కొందుర్గు పోలీస్ స్టేషన్ ని ఏసిపి శిరీష రాఘువేందర్ ఆకస్మిక తనిఖీలు

కొందుర్గు పోలీస్ స్టేషన్లో రికార్డులను పరిశీలించిన ఏసీపీ అధికారి

షాద్నగర్ నియోజకవర్గం కొందరు సికె న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 28: రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొందరు పోలీస్ స్టేషన్ లో ఏసీబీ శిరీష రాఘువేందర్ అకస్మికతకంగా తనిఖీలు నిర్వహించి స్టేషన్ లోని పలు రికార్డులను పరిశీలించారు ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో నిర్వహిస్తున్న రికార్డులను కేసుల వివరాలు పెండింగ్లో ఉన్న కేసులను స్థితిగతులను సమీక్షించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు పోలీస్ స్టేషన్ కి వచ్చే ప్రజలకు సకాలంలో న్యాయమందేలా అధికారులు విధులు నిర్వహించాలని సూచించారు శాంతి భద్రత పరిరక్షణలో అప్రపదంగా ఉండాలని ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలియజేశారు పోలీస్ స్టేషన్లో రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని వీధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతగా తీసుకోవాలని అధికారులకు సూచించేటట్లు సమాచారం ఇవ్వాలని ఏసిపి శిరీష రాఘువేందర్ కొనియాడారు

బల్లి పెద్ద వీరయ్యకు బీఆర్ఎస్ నేతల ఘన నివాళి

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామానికి చెందిన బల్లి పెద్ద వీరయ్య దశదిన కర్మ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చింతకాని మండల బీఆర్ఎస్ నాయకులు, గ్రామ ప్రముఖులు హాజరై బల్లి పెద్ద వీరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మంకెన రమేష్, బొడ్డు వెంకటరామారావు, గురిజాల హనుమంతరావు, తిరుమలాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, నాయకులు బండి రామారావు, గోగుల నరసింహారావు, బండి సైదులు, మడిపల్లి సైదులు, గోదా ప్రసాద్, బండి యాకోబు, చాపలమడుగు జోగయ్య తదితరులు పాల్గొన్నారు.

క్షతగాత్రులను పరామర్శించి పండ్లు బ్రెడ్ పంపిణీ చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. చింతకాని మండలంలోని తిమ్మినేనిపాలెం లో సోమవారం జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో గాయపడి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కూలీలను పరామర్శించి బాధితుల ఆరోగ్య స్థితి తెలుసుకొని వారికి సానుభూతి తెలియజేయడం జరిగింది వెంటనే ప్రభుత్వం స్పందించి వారికి ఆర్థిక సహాయం అందించి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని కోరడం జరిగిందిలి
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ వార్డ్ నెంబర్ షేక్ మీరా సాహెబ్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గోదా మంగయ్య బిఆర్ఎస్ నాయకులు దేశ బోయిన సురేష్ బెల్లంకొండ పృథ్వి తదితరులు పాల్గొనడం జరిగిందిద

డిమాండ్ల వ్యక్తీకరణ కోసం ఉద్యమాలు

గృహ కార్మికుల ఉద్యమాలలో వ్యక్తీకరణపై గీతంలో ఆతిథ్య ఉపన్యాసం

పటాన్చెరు, అక్టోబర్ 29(సీ కే న్యూస్ ప్రతినిధి):భారతదేశం, దక్షిణాఫ్రికాలోని గృహ కార్మికుల ఉద్యమాలు కుల వ్యతిరేక, స్త్రీవాద, నల్లజాతి చైతన్య ప్రసంగాల ద్వారా చట్టపరమైన, సామాజిక గుర్తింపు కోసం తమ డిమాండ్లను వ్యక్తీకరిస్తాయని అమెరికాలోని టఫ్ట్స్ విశ్వ విద్యాలయ సోషియాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్, న్యూఢిల్లీలోని సెంటర్ ఫర్ పాలసీ రీసెర్చ్ లో విజిటింగ్ ఫెలో డాక్టర్ సోనాల్ శర్మ అభిప్రాయపడ్డారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని ఆసియా అధ్యయన కేంద్రం (సీఏఎస్) యొక్క పట్టణీకరణ, లింగం, శ్రమ (యూజీఎల్) క్లస్టర్ ఉపన్యాస శ్రేణిలో భాగంగా 'ఇళ్ల నుంచి వీధుల వరకు: భారతదేశం, దక్షిణాఫ్రికాలో గృహ కార్మికుల ఉద్యమాలలో వ్యక్తీకరణ' అనే అంశంపై గురువారం ఆతిథ్య ఉపన్యాసాన్ని నిర్వహించారు.డాక్టర్ సోనాల్ శర్మ తన విస్తృతమైన క్షేత్ర పరిశోధన ఆధారంగా, శ్రమ, వర్గం, కులం, జాతి, లింగం యొక్క పరస్పర సంబంధాలను అన్వేషించారు. ఈ అంశాలు హక్కులు, గుర్తింపు కోసం గృహ కార్మికుల పోరాటాలను ఎలా ప్రభావితం చేస్తాయో ప్రముఖంగా ప్రస్తావించారు. కార్మిక ఉద్యమాలను తీర్చిదిద్దడంలో, గౌరవం, న్యాయం, సామాజిక భద్రత కోసం వారి డిమాండ్లను ముందుకు తీసుకెళ్లడంలో ప్రభుత్వం, కార్మిక సంఘాలు, ప్రభుత్వేతర సంస్థల (ఎన్జీవో) పాత్రలను కూడా ఆయన పరిశీలించారు.ఆంగ్లం, ఇతర భాషల విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్, యూజీఎల్ క్లస్టర్ సమన్వయకర్త డాక్టర్ దేబాద్రితా చక్రవర్తి, మీడియా స్టడీస్-విజువల్ కమ్యూనికేషన్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సుసాన్ కోషి ఈ ఆతిథ్య ఉపన్యాస కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్

- వరుస చోరీలకు పాల్పడిన ఐదుగురు నేరస్థుల అరెస్ట్
- ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో 12 చోరీ ఘటనల్లో ప్రమేయం
- నేరస్థులలో మహారాష్ట్ర కు చెందిన ముగ్గురు బాల నేరస్తులు.
- ఆలయాలు, ఇళ్లలో చోరీలు.. ద్విచక్ర వాహనాలు, మొబైల్ ఫోన్లు, నగదు అపహరణ
- రూ 8000 చోరీ సొత్తు,4 ద్విచక్ర వాహనాలు,3 మొబైల్ ఫోన్లు,50 కేజీల ఇత్తడి, స్వాధీనం చేసుకున్న ఆదిలాబాద్ రూరల్ పోలీసులు
- ఆదిలాబాద్ రూరల్ సీఐ రహీం పాషా

సికె.న్యూస్. ప్రతినిధి. అదిలాబాద్
ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల పరిధిలో పలు చోరీలకు పాల్పడిన ఐదుగురు నేరస్థులను ఆదిలాబాద్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు. నేరస్తులలో మహారాష్ట్రకు చెందిన ముగ్గురు బాల నేరస్తులు ఉన్నట్లు తెలిపారు. వీరి నుంచి చోరీలకు సంబంధించిన ద్విచక్ర వాహనాలు, మొబైల్ ఫోన్లు, నగదు తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.
పోలీసుల విచారణలో వెల్లడైన వివరాల ప్రకారం.. నిందితులు వివిధ ప్రాంతాల్లో తాత్కాలికంగా నివాసం ఉంటూ, ఒక ముఠాగా ఏర్పడి ఆలయాలు, ఇళ్లలో చోరీలకు పాల్పడటంతో పాటు ద్విచక్ర వాహనాలు, మొబైల్ ఫోన్లను దొంగిలించినట్లు వెల్లడైంది. చోరీ చేసిన డబ్బులను జల్సాలకు ఖర్చు చేసినట్లు విచారణలో తెలిపినట్లు పోలీసులు పేర్కొన్నారు.

నిందితులు చేసిన చోరీ ఘటనల వివరాలు:
1. బెల్లూరి అయ్యప్ప స్వామి ఆలయం: అక్టోబర్ 14న ఆలయం తలుపులు పగులగొట్టి, ధ్వజస్తంభానికి ఉన్న ఇత్తడి తొడుగు, హుండీలోని రూ. 2,000 నగదును అపహరించారు.
2. మావల కాలనీ: జూలై 6న ఒక ఇంటి తాళం పగులగొట్టి రూ. 13,000 నగదు, వెండి కడియం, పట్టా గొలుసులు అపహరించడంతో పాటు పక్కింట్లోకి చొరబడి రూ. 5,000 నగదు దొంగిలించారు.
3. మావల కాలనీ: జూలై 8న మరో ఇంటి తాళం పగులగొట్టి రూ. 10,000 నగదు, ఒక బంగారు ఉంగరాన్ని అపహరించారు.
4. ధన్నూర్ గ్రామం: సెప్టెంబర్ 12న ఇంటి ముందు పార్క్ చేసిన హోండా షైన్ మోటార్ సైకిల్‌ను దొంగిలించారు.
5. గిర్నూర్ గ్రామ శివారు: సెప్టెంబర్ 17న వైన్ షాప్ షట్టర్‌ను కత్తిరించి లోపలికి చొరబడి చిల్లర నగదును అపహరించారు.
6. నారాయణపూర్ గ్రామం: సెప్టెంబర్ 27న ఇంటి ముందు పార్క్ చేసిన హోండా షైన్ మోటార్ సైకిల్‌తో పాటు మరో ఇంటి ఆవరణలో ఉన్న రెండు మొబైల్ ఫోన్లను దొంగిలించారు.
7. సుంకిడి గ్రామ శివారు: అక్టోబర్ 17న అయ్యప్ప స్వామి ఆలయం తలుపులు పగులగొట్టి, హుండీలోని రూ. 2,500 నగదును అపహరించారు.
8. ఆదిలాబాద్ పట్టణం, నిర్మల్ జిల్లా సారంగాపూర్: అక్టోబర్ 23న ఆదిలాబాద్‌లోని దేవి రెస్టారెంట్ ముందు పార్క్ చేసిన పల్సర్ మోటార్ సైకిల్‌ను దొంగిలించారు.
9. అనంతరం ఆర్ అండ్ బీ గెస్ట్‌హౌస్ సమీపంలో బట్టలు విక్రయిస్తున్న దుకాణం నుంచి కొన్ని కొత్త బట్టలను అపహరించి,
10. అదే రోజు రాత్రి సారంగాపూర్ బస్టాండ్ ప్రాంతంలో ఇంటి ముందు పార్క్ చేసిన మరో మోటార్ సైకిల్‌ను దొంగిలించినట్లు విచారణలో వెల్లడైంది.
11. వైయస్సార్ కాలనీలో కాపర్ వైర్ దొంగతనం చేయడం.
12. నిర్మల్ మండలం మేడిపల్లి గ్రామంలో ఇత్తడి సామాగ్రి దొంగతనం చేయడం.

నేరస్థుల వివరాలు:
1. అరుణ్ చవాన్, యావత్మాల్ జిల్లా, ఉమర్‌ఖేడ్ తాలూకా చటారి గ్రామం, మహారాష్ట్ర.
2. బాల నేరస్థుడు (15 సంవత్సరాలు) -- యావత్మాల్ జిల్లా, చించోలి తాలూకా ఆర్ని ప్రాంతం, మహారాష్ట్ర రాష్ట్రం.
3. బాల నేరస్థుడు (10 సంవత్సరాలు) -- యావత్మాల్ జిల్లా, చించోలి తాలూకా ఆర్ని ప్రాంతం, మహారాష్ట్ర రాష్ట్రం.
4. బాల నేరస్థుడు (16 సంవత్సరాలు) -- యావత్మాల్ జిల్లా, ఉమర్‌ఖేడ్ తాలూకా చటారి గ్రామం, మహారాష్ట్ర రాష్ట్రం.
5. నిదాన్ పూర్ క్రిష్ణపే బారిక్య, గుడిహత్నూర్ ప్రాంతం, ఆదిలాబాద్ జిల్లా.

స్వాధీనం చేసుకున్న సొత్తు:
నిందితుల వద్ద నుంచి చోరీలకు సంబంధించిన బెల్లూరీ ఆలయం నుండి దొంగలించి ఉమర్కేడ్ కి చెందిన వ్యాపారి సయ్యద్ ఝా వద్ద 50 కిలోల ఇత్తడిని స్వాధీనం చేసుకోవడం, 4 ద్విచక్ర వాహనాలు,3 మొబైల్ ఫోన్లు, రూ 8000 నగదు తదితర వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాహనాల రిజిస్ట్రేషన్ నంబర్లు, మొబైల్ ఫోన్ల వివరాలు, నగదు మొత్తాన్ని సంబంధిత కేసు రికార్డుల ప్రకారం నమోదు చేయాల్సి ఉందని తెలిపారు, నిందితులను గురువారం అరెస్టు చేసే రిమాండ్ కి తరలిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ రూరల్ ఎస్సై వి విష్ణువర్ధన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాతర్లపాడు గ్రామ మాజీ సర్పంచ్ సామినేని రామారావు

- హత్య కేసులో నలుగురు నిందితుల అరెస్ట -
- అనుభవజ్ఞులైన పోలిస్ అధికారుల పర్యవేక్షణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పోరెన్సిక్ ఆధారాలతోదర్యాప్తు.

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.ఖమ్మం జిల్లా, చింతకాని మండలం, పాతర్లపాడు గ్రామానికి చెందిన సామినేని రామారావు. వయస్సు 72 సంవత్సరాలు, 31.10.2025 తేదీన తెల్లవారుజామున తన ఇంటి పక్కన ఉన్న కొట్టంలో హత్యకు గురయ్యారు. ఈ ఘటనపై చింతకాని పోలీస్ స్టేషన్లో జతీ. చీశీ. 324/2025, భారతీయ న్యాయ సంహిత (దీచీూ) సెక్షన్ 103(1) మరియు సెక్షన్ 190 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా క్లూస్ టీమ్ మరియు ఫోరెన్సిక్ సైన్స్ బృందం సహాయంతో సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. నిందితులకు సంబంధించినవిగా అనుమానిస్తున్న చెప్పులు మరియు కాలి ముద్రలు, ఎరుపు రంగు వస్త్రపు ముక్క, తెలుపు రంగుపై నల్లని గీతలు ఉన్న వస్త్రపు ముక్క, కత్తి కవర్లో పాటు ఇతర భౌతిక ఆధారాలను సేకరించారు. మృతుడి శరీరంపై ఉన్న గాయాలు, సంఘటనా స్థల పరిస్థితులు మరియు సాక్షుల వాంగ్మూలాలను కూడా పరిశీలించారు.

సాంకేతిక ఆధారాల విశ్లేషణ
నిందితులను గుర్తించేందుకు పోలీసులు విస్తృత స్థాయిలో సాంకేతిక దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా, ఫిర్యాదులో పేర్కొన్న అనుమానితులు, సాక్షులు మరియు ఫిర్యాదుదారు తెలిపిన వివరాల ఆధారంగా గుర్తించిన మొత్తం 24 మంది వ్యక్తులకు పాలిగ్రాఫ్ పరీక్షలు నిర్వహించేందుకు ఖమ్మంలోని గౌరవనీయ ××× అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టును అనుమతి కోరారు, కోర్టు సమన్లు అందుకున్న వారిలో ఆరుగురు అనుమానితులు స్వచ్ఛందంగా పరీక్షలకు సమ్మతి తెలిపారు. తదనుగుణంగా, 2026 జనవరి నెలలో కర్ణాటక రాష్ట్రం, బెంగళూరులోని ఫోరెన్సిక్ ల్యాబొరేటరీలో ఈ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల నివేదికలను దర్యాప్తులో సేకరించిన ఇతర ఆధారాలతో కలిపి పరిశీలించగా, కొన్ని సంబంధిత ఆధారాలు లభించాయి. దర్యాప్తును మరింత బలోపేతం చేసేందుకు గుజరాత్ రాష్ట్రం, గాంధీనగర్ లోని నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీ (చీఖీూఖ) నిపుణుల సహాయం కోరారు. ఆరుగురు సభ్యులతో కూడిన నిపుణుల బృందం ఖమ్మంకు వచ్చి ఫోరెన్సిక్ విశ్లేషణ నిర్వహించింది. ఈ విశ్లేషణ ద్వారా లభించిన సమాచారాన్ని కేసులో అందుబాటులో ఉన్న ఇతర ఆధారాలతో కలిపి పరిశీలించారు.

నలుగురు నిందితుల
దర్యాప్తులో సేకరించిన భౌతిక మరియు సాంకేతిక ఆధారాలు, ఇతర సంబంధిత సమాచారాన్ని విశ్లేషించిన అనంతరం నలుగురు నిందితులను అరెస్ట్ చేయడం జరిగింది.

అరెస్టయిన నిందితుల వివరాలు
-1) బోడపట్ల శ్రీనివాసరావు ఏ మెంటల్ శ్రీను, తండ్రి: పుల్లయ్య (లేట్), వయస్సు: 34 సంవత్సరాలు, కులం: గౌడ్, వృత్తి: మేస్త్రీ పని, నివాసం: మాలముత్యాలమ్మ సెంటర్, తెల్దారుపల్లి గ్రామం, ఖమ్మం రూరల్ మండలం.
2) నూకల లింగయ్య, తండ్రి: సైదులు (లేట్), వయస్సు: 43 సంవత్సరాలు, కులం: యాదవ, వృత్తి: వ్యవసాయం, నివాసం: చావడి సెంటర్, తెల్దారుపల్లి గ్రామం, ఖమ్మం రూరల్ మండలం.
3) మల్లారపు లక్ష్మయ్య, తండ్రి: రామయ్య (లేట్), వయస్సు: 24 సంవత్సరాలు, కులం: గౌడ్, వృత్తి: పెయింటర్ పని, నివాసం: తెల్దారుపల్లి గ్రామం, ఖమ్మం రూరల్ మండలం.
4) కార్లపూడి ఉదయ్ కుమార్ ఏ రుక్మాన్ కుమార్. తండ్రి ఆదినారాయణ, వయస్సు: 39 సంవత్సరాలు, కులం: మాల, వృత్తి: పెయింటింగ్ పని, నివాసం: తెల్దారుపల్లి గ్రామం, ఖమ్మం రూరల్ మండలం.

నిందితుల వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న వస్తువులు
1. నేరానికి ఉపయోగించినట్లు ఆరోపణలు ఉన్న రెండు

కత్తులు.
2. నిందితులు రెక్కీ నిర్వహించే సమయంలో ఉపయోగించినట్లు ఆరోపణలు ఉన్న నాలుగు సెల్ ఫోన్లు.
దర్యాప్తులో పాల్గొన్నఅధికారులు
1. పర్యవేక్షణ మరియు దర్యాప్తు బృందం
ఎస్. సారంగపాణి, ూజూ, వైరా దర్యాప్తుపై సమగ్ర పర్యవేక్షణ అధికారి.
వై. వెంకట ప్రసాద్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలిస్, వైరా దర్యాప్తు అధికారి.
వీరేందర్ మరియు శ్రీ జి. నరేష్. సబ్ ఇన్స్పెక్టర్లు ఆఫ్ పోలిస్ సహాయ దర్యాప్తు అధికారులు, దర్యాప్తులో విశేష ప్రతిభ కనబరిచిన వైరా ూజూ శ్రీ ఎస్. సారంగపాణి, వైరా జ× శ్రీ వై. వెంకట ప్రసాద్ మరియు బృందంలోని ఇతర అధికారులను ఖమ్మం పోలీస్ కమిషనర్ శ్రీ సునీల్ దత్ అభినందించి, వారికి రివార్డులు అందజేశారు.పాతర్లపాడు గ్రామ మాజీ సర్పంచ్ సామినేని రామారావు

హత్య కేసులో నలుగురు నిందితుల అరెస్ట -
అనుభవజ్ఞులైన పోలిస్ అధికారుల పర్యవేక్షణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పోరెన్సిక్ ఆధారాలతోదర్యాప్తు.

ఇందిరమ్మ ఇల్లు పేద ప్రజల ఎన్నో ఏళ్ల కల ప్రజాపాలన సీఎం గారి నాయకత్వంలో నెరవేరినది

గద్వాల టౌన్ 2వ, 3వ వార్డ్ ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన ఎమ్మెల్యే

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలో 3వ, 2వ వార్డ్ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి హాజరయ్యారు.3వ వార్డ్ చెందిన శేఖర్   కావడం జరిగినది. లి 2వ వార్డ్ చెందిన బాలస్వామి లినేడు ఇల్లు నిర్మాణం చేసుకొని నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది . నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే కానుకను అందజేశారు .
ఎమ్మెల్యే కి లబ్ధిదారులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు.
ఎమ్మెల్యే మాట్లాడుతూ ....
నూతన ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన లబ్ధిదారులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లు చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడం లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరు పేదలైన ప్రజలకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయించి వారికి విడతల వారీగా వారి ఖాతాలు డబ్బులను ఐదు లక్షల రూపాయలను నమోదు చేయడం జరిగింది. వాటికి తోడుగా లబ్ధిదారులు మరికొంత డబ్బులను తో ఇంటిని అన్ని వసతులతో ఏర్పాటు చేసుకోవడం జరిగినది.
గద్వాల నియోజకవర్గంలో మొదటి విడత లో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగినది. దాదాపుగా 2000 పైగా ఇండ్లు నిర్మాణం పనులు కొనసాగుతున్న. త్వరగా ఇంటి నిర్మాణం పనులు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేయాలి. ఈ ఇందిరమ్మ రాజ్యంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదింటి ప్రజల సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి తో సాధ్యమైనది అని పేర్కొన్నారు. ప్రజలు ఎవరు కూడా ఆందోళన అపోహాలు పడాల్సిన అవసరం లేదు ఇల్లు కట్టించుకుంటే డబ్బులు రావని అపోహాలు వద్దు ఇల్లు రానివారికి ఎవరు కూడా అపోహ పడవద్దండి. రెండో విడతలో త్వరలో కూడా అర్హులైన లబ్ధిదారులు కు మంజూరు ఏవిధంగా కృషి చేస్తామని తెలిపారు.

సీఎం గారికి గద్వాల్ ఎమ్మెల్యే కి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలపారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ , కౌన్సిలర్ నాగులు యాదవ్, జిల్లా సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, జి. వేణుగోపాల్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు రాజశేఖర్, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, నాయకులు గోవిందు, సాయి శ్యామ్ రెడ్డి కురుమన్న, ధర్మనాయుడు, జావిద, రామకృష్ణ,రంజిత్, వీరేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇల్లు పేద ప్రజల ఎన్నో ఏళ్ల కల ప్రజాపాలన సీఎం నాయకత్వంలో నెరవేరినది

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల : గద్వాల మండలం పరిధిలోని మర్లపల్లి ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన ఎమ్మెల్యే లి
ఈరోజు గద్వాల నియోజకవర్గం గద్వాల మండలం మర్లపల్లి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లిఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి హాజరయ్యారు. గద్వాల మండలం మర్లపల్లి చెందిన గోపాల్ నేడు ఇల్లు నిర్మాణం చేసుకొని నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది . నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే కానుకను అందజేశారు .
ఎమ్మెల్యే కి లబ్ధిదారులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు.
ఎమ్మెల్యే మాట్లాడుతూ ....
నూతన ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన లబ్ధిదారులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లు చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడం లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరు పేదలైన ప్రజలకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయించి వారికి విడతల వారీగా వారి ఖాతాలు డబ్బులను ఐదు లక్షల రూపాయలను నమోదు చేయడం జరిగింది. వాటికి తోడుగా లబ్ధిదారులు మరికొంత డబ్బులను తో ఇంటిని అన్ని వసతులతో ఏర్పాటు చేసుకోవడం జరిగినది.

గద్వాల నియోజకవర్గంలో మొదటి విడత లో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగినది. దాదాపుగా 2000 పైగా ఇండ్లు నిర్మాణం పనులు కొనసాగుతున్న. త్వరగా ఇంటి నిర్మాణం పనులు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేయాలి. ఈ ఇందిరమ్మ రాజ్యంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదింటి ప్రజల సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి తో సాధ్యమైనది అని పేర్కొన్నారు.
ప్రజలు ఎవరు కూడా ఆందోళన అపోహాలు పడాల్సిన అవసరం లేదు ఇల్లు కట్టించుకుంటే డబ్బులు రావని అపోహాలు వద్దు ఇల్లు రానివారికి ఎవరు కూడా అపోహ పడవద్దండి. రెండో విడతలో త్వరలో కూడా అర్హులైన లబ్ధిదారులు కు మంజూరు ఏవిధంగా కృషి చేస్తామని తెలిపారు. సీఎం కి గద్వాల్ ఎమ్మెల్యేకి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు రాజశేఖర్, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ నాగేష్, నాయకులు అజయ్ , మైలగడ్డ చంద్రశేఖర్, మద్దిలేటి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లిపేద ప్రజల ఎన్నో ఏళ్ల కల ప్రజాపాలన సీఎం నాయకత్వంలో నెరవేరినది

గద్వాల మండలం ఢ ధరూర్ మండలం ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన ఎమ్మెల్యే సతీమణి

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల : ఈరోజు గద్వాల నియోజకవర్గం గద్వాల మండలం పరిధిలోని పూడూర్, తుర్కొని పల్లి, గ్రామంలో ఢ ధరూర్ మండలం బూరెడ్డిపల్లి గ్రామం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లిఎమ్మెల్యే సతీమణి శ్రీ బండ్ల జ్యోతి లి హాజరయ్యారు.
గద్వాల మండలం పరిధిలోని పూడూర్, తుర్కొని పల్లి గ్రామానికి చెందిన , మధు, జయలక్ష్మి,కు లిమంజూరు కావడం జరిగినది . ధరూర్ మండలం పరిధిలోని బూరెడ్డి పల్లి నర్సింహాలులికు నేడు ఇల్లు నిర్మాణం చేసుకొని నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే సతీమణి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది
నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే సతీమణి కానుకను అందజేశారు .
ఎమ్మెల్యే సతీమణి కి లబ్ధిదారులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు.
ఎమ్మెల్యే సతీమణి మాట్లాడుతూ ....
నూతన ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన లబ్ధిదారులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లు చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడం లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరు పేదలైన ప్రజలకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయించి వారికి విడతల వారీగా వారి ఖాతాలు డబ్బులను ఐదు లక్షల రూపాయలను నమోదు చేయడం జరిగింది. వాటికి తోడుగా లబ్ధిదారులు మరికొంత డబ్బులను తో ఇంటిని అన్ని వసతులతో ఏర్పాటు చేసుకోవడం జరిగినది.
గద్వాల నియోజకవర్గంలో మొదటి విడత లో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగినది. దాదాపుగా 2000 పైగా ఇండ్లు నిర్మాణం పనులు కొనసాగుతున్న. త్వరగా ఇంటి నిర్మాణం పనులు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేయాలి. ఈ ఇందిరమ్మ రాజ్యంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదింటి ప్రజల సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి తో సాధ్యమైనది అని పేర్కొన్నారు.ప్రజలు ఎవరు కూడా ఆందోళన అపోహాలు పడాల్సిన అవసరం లేదు ఇల్లు కట్టించుకుంటే డబ్బులు రావని అపోహాలు వద్దు ఇల్లు రానివారికి ఎవరు కూడా అపోహ పడవద్దండి. రెండో విడతలో త్వరలో కూడా అర్హులైన లబ్ధిదారులు కు మంజూరు ఏవిధంగా కృషి చేస్తామని తెలిపారు.
ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి కి గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి కి గద్వాల నియోజకవర్గ ప్రజలందరి తరఫున ధన్యవాదాలు .....

ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మాట్లాడుతూ ...
ఎన్నో ఏళ్ళు గా మా సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి మాకు చాలా సంతోషంగా ఉన్నది మేము ఎల్లప్పుడూ సీఎం కి మంత్రి కి మా ఎమ్మెల్యే కి రుణపడి ఉంటామని వారికి ధన్యవాదాలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా చైర్మన్ సుభాన్, రెడ్డి సేవాసమితి మహిళా అధ్యక్షురాలు రాధమ్మ పూడూరు సర్పంచ్ బుజ్జన్న బూరెడ్డి పల్లి సర్పంచ్ విజయ్ నాయకులు నరేందర్ రెడ్డి కేశవరెడ్డి రామన్ గౌడు రంగయ్య గౌడ్ బిసన్న గడ్డం సుందర్ రాజు నాయకులు, యూత్ సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

ముత్తారపుకట్ట పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫాం పంపిణీ

సీకే న్యూస్ ప్రతినిధి ఇల్లందు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం ముత్తారపుకట్ట పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫాం కుట్టించి వారి తల్లిదండ్రులు అందజేశారు.పిల్లలకు ఈ విద్యా సంవత్సరం స్పోర్ట్స్ డ్రెస్ ఏర్పాటుకు పిల్లల తల్లిదండ్రులే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 25,200 రూపాయలు విరాళం పాఠశాలకు అందించి స్పోర్ట్స్ యూనిఫాం పంపిణీకి సహకరించి పాఠశాల విద్యార్థులకు అందజేశారనివీ కబ్బాకుల రవి,వావీజ చైర్మన్ కుంజ కృష్ణవేణి,వార్డు మెంబరు మెస్సు వసంత కుమారి,పాఠశాల దాత కుంజ రాంబాబు అన్నారు.ఈ విధముగా స్వచ్ఛందంగా

తల్లిదండ్రులు స్పందించి ఉపాధ్యాయులు కోరిన వెంటనే స్పోర్ట్స్ డ్రెస్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.
పిల్లల తల్లిదండ్రులను పాఠశాల ఉపాధ్యాయులు, వావీజ చైర్మన్, వార్డు మెంబర్ గ్రామస్తులు హృదయపూర్వకంగా అభినందించారు.పాఠశాలకు భవిష్యత్తులో ఏ అవసరాలు ఉన్న తమవంతుగా ఆర్థిక సహాయం అందించి పాఠశాల అభివృద్ధికి, మౌలికవసతులను పెంపొందించుటకు ఉపాధ్యాయులకు సహకరిస్తామని తల్లిదండ్రులు హామీ ఇచ్చారు.అందుకు పాఠశాల ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఫోరెన్సిక్ ఆధారాలతో మాజీ సర్పంచ్ హత్య కేసు మిస్టరీ ఛేదన!

పాతర్లపాడు రామారావు హత్య కేసులో నలుగురు అరెస్ట్.. రెండు కత్తులు, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని, అక్టోబర్ 29: ఖమ్మం జిల్లా చింతకాని మండలం పాతర్లపాడు గ్రామ మాజీ సర్పంచ్ సామినేని రామారావు హత్య కేసులో ఖమ్మం పోలీసులు కీలక పురోగతి సాధించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఫోరెన్సిక్ ఆధారాలు, నిపుణుల విశ్లేషణతో సమగ్ర దర్యాప్తు చేపట్టి నలుగురు నిందితులను అరెస్టు చేశారు. నిందితుల నుంచి రెండు కత్తులు, రెక్కీ నిర్వహణకు ఉపయోగించినట్లు భావిస్తున్న నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఐపీఎస్ వెల్లడించారు.

తెల్లవారుజామున హత్య.. పక్కా ఆధారాలతో దర్యాప్తు

పాతర్లపాడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సామినేని రామారావు (72) 2025 అక్టోబర్ 31న తెల్లవారుజామున తన ఇంటి పక్కన ఉన్న కొట్టంలో హత్యకు గురయ్యారు. ఈ ఘటనపై చింతకాని పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 324/2025గా బీఎన్ఎస్ సెక్షన్లు 103(1), 190 కింద కేసు నమోదు చేశారు.
సంఘటనా స్థలాన్ని క్లూస్ టీమ్, ఫోరెన్సిక్ సైన్స్ బృందాలు పరిశీలించి చెప్పులు, కాలి ముద్రలు, వస్త్రపు ముక్కలు, కత్తి కవర్‌తో పాటు ఇతర భౌతిక ఆధారాలను సేకరించాయి.
మృతుడి శరీరంపై ఉన్న గాయాలు, సంఘటనా స్థల పరిస్థితులు, సాక్షుల వాంగ్మూలాలను విశ్లేషిస్తూ దర్యాప్తు కొనసాగించారు.

బెంగళూరులో పాలిగ్రాఫ్ పరీక్షలు..

గాంధీనగర్ నిపుణుల సహకారం

కేసులో అనుమానితులు, సాక్షులు, ఫిర్యాదుదారు తెలిపిన వివరాల ఆధారంగా గుర్తించిన 24 మందికి పాలిగ్రాఫ్ పరీక్షలు నిర్వహించేందుకు కోర్టు అనుమతి కోరారు. వారిలో ఆరుగురు స్వచ్ఛందంగా సమ్మతి తెలపడంతో 2026 జనవరిలో బెంగళూరులోని ఫోరెన్సిక్ ల్యాబొరేటరీలో పరీక్షలు నిర్వహించారు.
దర్యాప్తును మరింత బలోపేతం చేసేందుకు గుజరాత్‌లోని గాంధీనగర్ నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీకి చెందిన ఆరుగురు నిపుణుల బృందం ఖమ్మంకు వచ్చి విశ్లేషణ చేపట్టింది. ఈ పరీక్షలు, విశ్లేషణల ద్వారా లభించిన సమాచారాన్ని ఇతర ఆధారాలతో సమన్వయం చేసి పరిశీలించిన అనంతరం నలుగురు నిందితులను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.

అరెస్టయిన నిందితులు వీరే :

1.బోడపట్ల శ్రీనివాసరావు అలియాస్ మెంటల్ శ్రీను (34)
2.నూకల లింగయ్య (43)
3.మల్లారపు లక్ష్మయ్య (24)
4.కార్లపూడి ఉదయ్ కుమార్ అలియాస్ రుక్మాన్ కుమార్ (39)

వీరంతా ఖమ్మం రూరల్ మండలం తెల్దారుపల్లి గ్రామానికి చెందినవారు.

రెండు కత్తులు.. నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనంలి

నిందితుల నుంచి నేరానికి ఉపయోగించినట్లు ఆరోపణలు ఉన్న రెండు కత్తులు, రెక్కీ నిర్వహణ సమయంలో ఉపయోగించినట్లు భావిస్తున్న నాలుగు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

దర్యాప్తు బృందానికి కమిషనర్ ప్రశంసలు

ఈ కేసు దర్యాప్తును వైరా ఏసీపీ ఎస్. సారంగపాణి పర్యవేక్షించగా, వైరా సీఐ వై. వెంకట ప్రసాద్ దర్యాప్తు అధికారిగా వ్యవహరించారు. ఎస్ఐలు వీరేందర్, జి. నరేష్ సహాయ దర్యాప్తులో పాల్గొన్నారు. కేసు ఛేదనలో విశేష కృషి చేసిన పోలీసు అధికారులను ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించి రివార్డులు అందజేశారు.సాంకేతిక పరిజ్ఞానం, ఫోరెన్సిక్ నిపుణుల సహకారం, భౌతిక ఆధారాల విశ్లేషణతో కేసు దర్యాప్తును ముందుకు తీసుకెళ్లిన పోలీసు బృందం కృషిని కమిషనర్ ప్రశంసించారు.

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా

- శీనన్న సేన రాష్ట్ర అధ్యక్షులు
- గుడిపూడి రజనీకాంత్ ఆధ్వర్యంలో

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. ప్రొద్దుటూరు గ్రామంలో భారీ ఎత్తున అయ్యప్ప స్వాములకు మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా ఏర్పాటు చేయబడింది అనంతరం ప్రొద్దుటూరు తూటికుంట్ల లక్ష్మీపురం నాగిలిగొండ చింతకాని గ్రామాల అయ్యప్ప గురు స్వాములను శాలువులతో ఘనంగా సన్మానించడం జరిగినది
ఈ కార్యక్రమంలో 5 గ్రామాల నుండి 200 మంది అయ్యప్ప స్వాములు విచ్చేసి ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు

గ్రాడ్యుయేట్లను ఓటర్లుగా నమోదు చేయించాలి...

- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు పై నిర్వహించిన సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి
- డా. అంజనేయ గౌడ్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్.కేశవ్

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల : ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు పై ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం నిర్వహించారు....
ఈ సందర్భంగా మాట్లాడుతూ..
గ్రామాల్లో ప్రతి గ్రాడ్యుయేటర్లను కలిసి ఓటరు నమోదు ప్రక్రియను వేగ వంతంగా పూర్తి చేయాలన్నారు. కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు మూడేళ్లు గడిచినా అమలు చేయలేదన్నారు. రైతులకు కరెంట్ కష్టాలు తీసుకొచ్చిందని,సాగు నీరం దించడంలో సర్కారు విఫలమైందన్నారు. బియ్యం, నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగినట్లు తెలిపారు. కరోనా కష్టకాలంలో కేసీఆర్ పేదలకు అండగా నిలిచారని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు,రిటైర్డ్ ఉద్యోగుల్లో కాంగ్రెస్ పాలనపై వ్యతిరేకత పెరిగిందన్నారు.
పట్టభద్రులు ఉచితంగా ఓటర్లగా నమోదు చేసుకునేందుకు నియోజకవర్గంలో హెల్ప్ డిస్కు ఏర్పాటు చేశాము అని తెలిపారు.....
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు....
ఈ కార్యక్రమంలో జి.రాఘవేంద్ర రెడ్డి, కురవ పల్లయ్య,వెంకటేశ్వర రెడ్డి, కౌన్సిలర్లు నరసింహులు,దుబన్న, సంటెన్న,గువ్వల గోపాల్,మోహన్ యాదవ్,చిత్తారి కిరణ్,సాకి డేవిడ్, చక్రిధర్ రెడ్డి,కమ్మరి రాము,మోనేష్ మరోజు, యూసఫ్, లక్ష్మీకాంత్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,ప్రతాప్,రామకృష్ణ,జాంపల్లి భరత్ సింహారెడ్డి, బాసు గోపాల్,సోమశేఖర్ రెడ్డి,తిమ్మప్ప గౌడ్, డ్యామ్ శ్రీను,ముని,ఆంజనేయులు,రమేష్,నాగరాజు, పరశురాముడు, లక్ష్మణ మరియు పార్టీ సీనియర్, పట్టభద్రులు మరియు తదితరులు పాల్గొన్నారు....

శివం బేకరీ ఢ స్వీట్ హౌస్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల : ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని సుంకులమ్మ మెట్టు నందు శివం బేకరీ ఢ స్వీట్ హౌస్ ను ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా లిఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. శివం బేకరీ ఢ స్వీటు ను ఎమ్మెల్యే చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే కి యాజమాన్యం శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు . బేకరీ షాప్ లో మొట్టమొదటిగా ఎమ్మెల్యే చాక్లెట్ కొనుగోలు చేశారు .
ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహాలు యాదవ్ మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్, జిల్లా సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, జిల్లా సర్పంచుల సంఘం జిల్లా రాజశేఖర్, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, నాయకులు నర్సింగరావు, గోవిందు, మైలగడ్డ చంద్రశేఖర్ , ధర్మ నాయుడు, ఆంజనేయులు, రాంబాబు గౌడ్, వీరేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వాజేడు భీమ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా అల్లి ప్రశాంత్ కుమార్

సీకే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్ : భీమ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ములుగు జిల్లా వాజేడు బీమ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వాజేడు భీమ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తెలంగాణ వార్త దినపత్రిక అల్లి ప్రశాంత్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా అరకిల్ల సమ్మయ్య విశాల భారతి, సెక్రెటరీగా సర్వేశ్వరరావు మన తొలివెలుగు, జాయింట్ సెక్రటరీగా అగ్గి శేఖర్ పెన్ గన్, కోశాధికారిగా సీకే న్యూస్ రహీమ్, నిత్య నిఘ కార్తీక్, డిడి 9 న్యూస్ వేణు, తెలంగాణ న్యూస్ కీసరి ప్రసాద్ ఎన్నికయ్యారు ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు పలువురు పత్రికేయులు శుభాకాంక్షలు తెలిపారు ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకు రావడంలో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలబడడంలో పాత్రికేయుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. నిష్పక్షపాత వార్తలతో, ప్రజల విశ్వాసాన్ని జర్నలిస్టుల ఐక్యతను కాపాడాలని సూచించారు. అల్లి ప్రశాంత్ నాయకత్వంలో భీమ్ మీడియా అసోసియేషన్ బలోపేతమై పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు

పేశీజర్ల గ్రామంలో సిసి రోడ్డు ప్రారంభోత్సవం

- పెంజర్ల గ్రామ అభివృద్ధికి మరో ముందడుగు వేసిన గ్రామ సర్పంచ్ జగన్
- పెంజర్ల గ్రామములో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మాజీ జడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి గ్రామ సర్పంచ్ జగన్

షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 29: రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పరిధిలోని పెంజర్ల గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని గ్రామ సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ అన్నారు జగన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రామంలో నూతనంగా నిర్మించిన సిసి,రోడ్డుని,ప్రారంభోత్సవానికిగ్రా ముఖ్యఅతిథిగా కొత్తూరు మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి సర్పంచ్ ఎర్రోళ్ల జగన్తో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ప్రజలకు,మెరుగైనసేవలు,సౌకర్యం కల్పించడంతో పాటు రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు సీసీ రోడ్డు నిర్మాణం ఎంతో ముఖ్యమని గ్రామ సర్పంచ్ జగన్ కొనియాడారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సీసీ రోడ్డు నిర్మాణం పట్ల హర్ష వ్యక్తం చేశారు గ్రామాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలకు అవసరమైన రోడ్లు డ్రైనేజీ నీటి సౌకర్యాలను కల్పించాలని సర్పంచ్ కొనియాడారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి గౌస్ ఉప సర్పంచ్ శాంతన్ రెడ్డి వార్డు సభ్యులు మామిడి భారతమ్మ మంద మాధవి ఆకాపల్లి మాధవి దేశాల శారద కే వేదాంతచారి అర్బస్ కటిక మై బుజ్జి కట్నం రమాదేవి డీలర్ రాజేందర్ రెడ్డి దేశాల జయపాల్ సహదేవ్ మంద శ్రీను దేశాల ఎల్లయ్య స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు

కొందుర్గు పోలీస్ స్టేషన్ ని ఏసిపి శిరీష రాఘవేందర్ ఆకస్మిక తనిఖీలు

కొందుర్గు పోలీస్ స్టేషన్లో రికార్డులను పరిశీలించిన ఏసీపీ అధికారి

షాద్నగర్ నియోజకవర్గం కొందరు సికె న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 29: రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొందరు పోలీస్ స్టేషన్ లో ఏసీబీ శిరీష రాఘవేందర్ అకస్మితకంగా తనిఖీలు నిర్వహించి స్టేషన్ లోని పలు రికార్డులను పరిశీలించారు ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో నిర్వహిస్తున్న రికార్డులను కేసుల వివరాలు పెండింగ్లో ఉన్న కేసులను స్థితిగతులను సమీక్షించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు పోలీస్ స్టేషన్ కి వచ్చే ప్రజలకు సకాలంలో న్యాయమందేలా అధికారులు విధులు నిర్వహించాలని సూచించారు శాంతి భద్రత పరిరక్షణలో అప్రపదంగా ఉండాలని ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలియజేశారు పోలీస్ స్టేషన్లో రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతగా తీసుకోవాలని అధికారులకు సూచించేటట్లు సమాచారం ఇవ్వాలని ఏసిపి శిరీష రాఘవేందర్ కొనియాడారు

శ్రీ వరలక్ష్మి రైస్ మిల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల ఈరోజు గద్వాల నియోజకవర్గంలోని కె. టి దొడ్డి మండల పరిధిలో నందిన్నె గ్రామ శ్రీ వరలక్ష్మి రైస్ మిల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. శ్రీ వరలక్ష్మి రైస్ మిల్ ను ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి స్విచ్ ఆన్ చేసి రైస్ మిల్లు ప్రారంభించారు. ఎమ్మెల్యే కి మిల్లు యజమాని శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు ... ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, నందిన్నె ప్రకాష్ రావు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమంతు, జిల్లా సర్పంచ్ సంఘం అధ్యక్షులుతీ రాజశేఖర్, మాజీ ఎంపీపీ విజయ్, నాయకులు ఉరుకుంద మైలగడ్డ చంద్రశేఖర్, యుగేందర్ గౌడ్, వెంకటేష్, రంగారెడ్డి, మహాదేవుడు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నాట్కో ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ప్రారంభోత్సవం దేవేందర్ యాదవ్

- ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని దేవేందర్ యాదవ్ కొనియాడారు
- నాట్కో కంపెనీ ఆధ్వర్యంలో పాత మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఉచిత దంత వైద్య శిబిరాన్ని ప్రారంభోత్సవం చేసిన దేవేందర్ యాదవ్
- జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు అంగూర్ నాయక్
- నాట్కో కంపెనీ ట్రస్ట్ సిబ్బంది డాక్టర్స్ పాల్గొన్నారు

షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 28: రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పరిధిలోని ఉచిత దంత వైద్య శిబిరాన్ని దేవేందర్ యాదవ్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో కల్పించడం అభినందనీయమని ఆయన కొనియాడారు ఈ సందర్భంగా దేవేందర్ యాదవ్ మాట్లాడుతూ ప్రజల తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని చూపించారు ఉచిత వైద్య శిబిరాల ద్వారా పేద ప్రజలకు మధ్యతరగతి కుటుంబాలకు ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి ఉంటాయని తెలిపారు నెట్కో కంపెనీ ట్రస్టు ద్వారా 300 మంది కి ట్రీట్మెంట్ ఇవ్వడం జరిగిందని కంపెనీ యజమాన్యం తెలియపరిచింది పేద ప్రజలకు మధ్యతరగతి కుటుంబాలకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటాయని నాట్కో కంపెనీ యజమాన్యం ప్రజలకు తెలియపరిచారు ఈ శిబిరంలో వైద్యులు ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్యులు సలహాలు అందించారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

నూతన గృహప్రవేశానికి హాజరైన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

బాసు హనుమంతు నాయుడు

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు గద్వాల నియోజకవర్గం కె.టి.దొడ్డి మండలం నందిన్నె గ్రామంలో డ్రైవర్ వీరన్న గారి నూతన గృహప్రవేశానికి హాజరై, వారు ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పాల్గొని, వారికి శుభాకాంక్షలు తెలిపారు... అనంతరం,బాసు హనుమంతు నాయుడు ని ఇంటి యజమాని శాలువతో సత్కరించారు...ఈ కార్యక్రమంలో సర్పంచు సాకి డేవిడ్,బాసు గోపాల్,అంజి, నూర్ పాషా,నరసింహులు, గోవిందు,తిమ్మప్ప, రాముడు, మల్లికార్జున్, మహేందర్, నరేష్ మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.....

పింఛన్ల పంపిణీలో టీడీపీ కార్యకర్తలు ఓటర్లను ప్రభావితం చేయకుండా చూడాలి

తాడేపల్లి: సి కె న్యూస్ ప్రతినిధి రాష్ట్రంలో నవంబరు 1న జరిగే పింఛన్ల పంపిణీ సందర్భంగా టీడీపీ కార్యకర్తలు ఓటర్లను ప్రభావితం చేయకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఎస్ఈసీ)కి వైయస్సార్‌సీపీ విజ్ఞప్తి చేసింది. అలాగే అర్నబ్ తుపాన్ నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా ఓటర్ల జాబితాల తయారీకి ఇచ్చిన షెడ్యూల్ ను సవరించాలని పార్టీ కోరింది. దీంతో పాటు మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో వైయస్సార్‌సీపీ అభ్యర్థులను వేధించిన అధికారులపై దర్యాప్తు చేయించి, తగు చర్యలు తీసుకోవాలని కోరింది. ఇంకా మదనపల్లెలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు పార్టీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి నాలుగు వేర్వేరు లేఖలు ఎస్ఈసీకి పంపారు.

ఆయా లేఖల్లో వైయస్సార్‌సీపీ ఏయే అంశాలు ప్రస్తావించిందంటే..:

పింఛన్ల పంపిణీని టీడీపీ ప్రభావితం చేయకుండా చూడాలి:

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అక్టోబర్ 30న జరుగుతున్న పింఛన్ల పంపిణీలో టీడీపీ కార్యకర్తలు ఓటర్లను ప్రభావితం చేయకుండా నిరోధించాలని వైఎస్సార్సీపీ రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు అత్యవసర విజ్ఞప్తి చేసింది. ప్రభుత్వం సాధారణంగా ప్రతి నెల 1వ తేదీన పంపిణీ చేసే సామాజిక భద్రతా పింఛన్లను, స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఒకరోజు ముందుగానే అక్టోబర్ 30న ఇస్తున్న విషయాన్ని లేఖలో ప్రస్తావించింది.

రేపు జరిగే పింఛన్ల పంపిణీ సందర్భంగా టీడీపీ నాయకులు, పార్టీ కార్యకర్తలు ప్రభుత్వ ఉద్యోగులతో కలిసి వెళ్లి లబ్ధిదారుల ఇళ్లను సందర్శించి, అధికార పార్టీకి అనుకూలంగా ఓటర్లను ప్రభావితం చేయడానికి ప్రయత్నించే అవకాశం ఉందని తమకు తీవ్రమైన ఆందోళన ఉందని, ప్రజాసంక్షేమ పథకం కింద అందించే పింఛన్ల పంపిణీని ఎన్నికల ప్రచారానికి లేదా ఓటర్లను ప్రలోభపెట్టడానికి ఉపయోగించే ప్రమాదం ఉందని భావిస్తున్నట్లు తెలిపింది. అందువల్ల పింఛన్ల పంపిణీ సమయంలో టీడీపీ నాయకులు, పార్టీ కార్యకర్తలు, ఇతర రాజకీయ ప్రతినిధులు ప్రభుత్వ సిబ్బందితో కలిసి వెళ్లకుండా రాష్ట్ర ఎన్నికల కమిషన్ కఠినమైన ఆదేశాలు జారీ చేయాలని కోరింది. ఈ కార్యక్రమాన్ని కేవలం అధీకత ప్రభుత్వ ఉద్యోగులే నిర్వహించేలా చూడాలని, రాజకీయ జోక్యాన్ని నిరోధించేందుకు జిల్లా కలెక్టర్లు, పోలీసు అధికారులు, ఎన్నికల అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేయాలని కోరింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించేలా వ్యవహరించే రాజకీయ కార్యకర్తలు, వారికి సహకరించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కూడా విజ్ఞప్తి చేసింది.

మదనపల్లెలో పోలింగ్ రోజు అక్రమాలను అడ్డుకోవాలి:

నవంబరు 1న జరిగే మున్సిపల్ ఎన్నికల సమయంలో అభ్యర్థులు, పోలింగ్ ఏజెంట్లు, ఓటర్లు బెదిరింపులు లేదా అడ్డంకులను ఎదుర్కొనే అవకాశం ఉందని మదనపల్లె మున్సిపాలిటీ చైర్‌పర్సన్ అభ్యర్థి జింకా వెంకట చలపతి లేవనెత్తిన ఆందోళనలను పార్టీ రాష్ట్ర ఎన్నికల కమిషన్ దష్టికి తెచ్చింది. మదనపల్లెలో జరిగే ఎన్నికల ముందు కొంతమంది వ్యక్తులను సమీకరించినట్లు తమకు సమాచారం అందిందని అభ్యర్థి పేర్కొన్నట్లు లేఖలో తెలిపింది. దీనివల్ల అభ్యర్థులు, పోలింగ్ ఏజెంట్లను బెదిరించడం, పోలింగ్ కేంద్రాల వద్ద అంతరాయాలు సష్టించడం, ఓటు హక్కు వినియోగానికి ఆటంకం కలిగించడం వంటి పరిణామాలు చోటుచేసుకునే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది.

ఈ నేపథ్యంలో ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకుని, సంబంధిత అధికారులకు తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించాలని కోరింది. ఎన్నికల సమయంలో, ముఖ్యంగా పోలింగ్ రోజున, మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మదనపల్లె మున్సిపాలిటీ పరిధిలోకి రాకుండా చర్యలు తీసుకోవాలని, ఆయన అనుచరుల జోక్యాన్ని నివారించాలని విజ్ఞప్తి చేశారు. దీంతో పాటు గతేడాది ఆగస్టు 12న ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నిక సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వైఎస్సార్సీపీ పోలింగ్ ఏజెంట్ పై చేసిన దాడికి సంబంధించిన వీడియోలు, మీడియా కథనాలను కూడా ఈ లేఖతో పాటు పంపింది. ఈ ఘటనపైనా చర్యలు తీసుకోవాలని వైఎస్సార్సీపీ కోరింది.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా ఓటర్ల జాబితా సవరణకు రీషెడ్యూల్:

మరోవైపు తుపాను కారణంగా ఏర్పడిన అంతరాయాలు, ఓటర్ల వివరాల ధ్రువీకరణకు తగిన సమయం లేకపోవడంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా ఓటర్ల జాబితాల తయారీ షెడ్యూల్‌ను సవరించాలని వైఎస్సార్సీపీ కోరింది. ఈ సందర్భంగా కాకినాడ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు శంకర శివ ప్రసన్న సాగర్ లేవనెత్తిన ఆందోళనలను పార్టీ ఎన్నికల కమిషన్ దృష్టికి తెచ్చింది. 23 పట్టణ స్థానిక సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా ఓటర్ల గుర్తింపు, జాబితాల తయారీ, ప్రచురణకు సంబంధించి అక్టోబరు 23న జారీ చేసిన జీఓ ఆర్టీ నెం:1298 లోని షెడ్యూల్‌పై అభ్యంతరాలు వ్యక్తం చేసింది.

ఇంత తక్కువ సమయంలో సర్వే పూర్తి చేయడం వల్ల ఓటర్ల వివరాల సేకరణ, ధ్రువీకరణ, తప్పుల సవరణ ప్రక్రియల నాణ్యతపై ఆందోళనలు ఉన్నాయని పేర్కొంది. శ్రీకాకుళం, కాకినాడ, రాజమహేంద్రవరం, మంగళగిరి వంటి అధిక జనాభా కలిగిన మున్సిపల్ కార్పొరేషన్లలో ఇంటింటి సర్వే పూర్తి చేయడానికి, రికార్డులను పరిశీలించడానికి, తప్పులను సరిదిద్దడానికి తగిన సమయం అవసరమని తెలిపింది.

అక్టోబర్ 25 నుంచి 28 మధ్య తుపాను పరిస్థితులు ఏర్పడటంతో సర్వే, ముసాయిదా జాబితాల ప్రచురణ, అభ్యంతరాల స్వీకరణ ప్రక్రియలకు అంతరాయం కలిగిందని గుర్తుచేసింది. దీంతో సిబ్బంది సర్వేను పూర్తి చేయలేకపోయారని, ఓటర్లు ముసాయిదా జాబితాలను పరిశీలించి తప్పులు గుర్తించడం, అభ్యంతరాలు సమర్పించడం కూడా కష్టమైందని తెలిపింది. అభ్యంతరాల స్వీకరణకు ఒక్కరోజు మాత్రమే ఇచ్చి, వెంటనే తుది జాబితాలను ప్రచురించడం వల్ల ప్రజలకు తగిన పరిశీలన అవకాశం లభించదని పేర్కొంది. సర్వే పూర్తికాకుండానే తుది జాబితాలు ప్రకటిస్తే అర్హులైన ఓటర్లు జాబితా నుంచి తొలగించబడే లేదా తప్పుగా వర్గీకరించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. కాబట్టి ఈ ప్రక్రియ పూర్తి చేసేందుకు కొత్త షెడ్యూల్ ప్రకటించాలని కోరింది.

పక్షపాతం చూపిన అధికారులపై తక్షణ చర్యలు తీసుకోవాలి:

మున్సిపల్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో పోలీసు అధికారుల పక్షపాత వైఖరి, జోక్యం, నామినేషన్ల దాఖలుకు అడ్డంకులు, బలవంతపు ఉపసంహరణలపై వచ్చిన తీవ్రమైన ఫిర్యాదులను వైయస్సార్‌సీపీ కమిషన్ దృష్టికి తెచ్చింది. గతంలో సమర్పించిన ఫిర్యాదుల్లో పేర్కొన్న ఆరోపణలతో పాటు, తాజాగా వెలుగులోకి వచ్చిన మరికొన్ని పేర్లు, ఘటనలను కూడా కమిషన్ దృష్టికి తీసుకువచ్చింది. ఈ ఆరోపణలు ఎన్నికల మిగిలిన దశల నిష్పక్షపాత నిర్వహణపై ఆందోళన కలిగిస్తున్నందున తక్షణ జోక్యం అవసరమని భావిస్తున్నట్లు తెలిపింది.

పోలీసు అధికారులు తమ విధులను నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిన సమయంలో, టీడీపీకి అనుకూలంగా వ్యవహరించారని, వైఎస్సార్సీపీ అభ్యర్థులను నామినేషన్లు దాఖలు చేయకుండా అడ్డుకున్నారని, బెదిరింపులకు పాల్పడ్డారని, నామినేషన్లను ఉపసంహరించుకునేలా ఒత్తిడి తెచ్చారని ఫిర్యాదులో ఆరోపించింది. కొన్ని సందర్భాల్లో ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలపై బైండోవర్ కేసులు నమోదు చేయడం, తప్పుడు కేసులు పెడతామని బెదిరించడం, దాడులు జరిగినప్పుడు రక్షణ కల్పించకపోవడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయని తెలిపింది. ఈ ఆరోపణలను పరిశీలించి, సంబంధిత అధికారుల పాత్రపై స్వతంత్ర విచారణ జరిపించాలని కోరింది.

ఇందులో నియోజకవర్గాల వారీగా చూస్తే కర్నూలు రేంజ్ లో కర్నూలు డీఐజీ కె. ప్రవీణ్, పులివెందులలో అదనపు ఎస్పీ ప్రకాశ్ బాబు, రాజంపేటలో సీఐ హేమసుందర్ రావు, బద్వేల్, చిత్తూరు, గుంటూరు, గుడివాడ, మాచర్ల, వినుకొండ, పెదకూరపాడు ప్రాంతాల్లో నామినేషన్ల దాఖలుకు అడ్డంకులు, బెదిరింపులు, దాడులు, నామినేషన్ పత్రాలను చించివేయడం, అభ్యర్థులను ముందస్తుగా అదుపులోకి తీసుకోవడం వంటి ఆరోపణల్ని ప్రస్తావించింది. అలాగే ప్రకాశం జిల్లాలోని కొండేపి, మార్కాపురం జిల్లాలోని యర్రగొండపాలెం, శ్రీకాకుళం జిల్లాలోని టెక్కలి తదితర నియోజకవర్గాల్లో పోలీసు అధికారులు తీవ్ర అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని, వైఎస్సార్సీపీ అభ్యర్థుల నామినేషన్లను అడ్డుకున్నారని ఫిర్యాదులో తెలిపింది. కాబట్టి ఆయా అధికారులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది.

హైకోర్టు ఆదేశాల ప్రకారం ఎన్నికలకు సీసీటీవీల భద్రత, వెబ్ కాస్టింగ్:

అలాగే మున్సిపల్ ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించే విషయంలో హైకోర్టు ఆదేశాల అమలుపై వైఎస్సార్సీపీ మరో వినతిపత్రం కూడా రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు పంపింది. ఇందులో గతంలో పంపిన మూడు వినతిపత్రాలు, హైకోర్టు అక్టోబర్ 16న ఇచ్చిన ఉత్తర్వుల ప్రతుల్ని జత చేసింది. ఇందులో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రక్రియలో హింస, బెదిరింపులు, అడ్డంకులు ఎదురవుతున్నాయని పార్టీ గతంలోనే కమిషన్ దృష్టికి తీసుకువచ్చిందని వైఎస్సార్సీపీ మరో లేఖలో ప్రస్తావించింది. పుంగనూరు, పులివెందుల, కడప, కమలాపురం, తిరుపతి, రాయచోటి, రాజంపేట, నెల్లూరు, నంద్యాల, ఆదోని, చెమ్మకుర్తి, ధర్మవరం, దాచేపల్లి, జమ్మలమడుగు, దర్శి, గురజాల తదితర ప్రాంతాల్లో నామినేషన్ పత్రాలను లాక్కోవడం, చించివేయడం, అభ్యర్థులు, ప్రతిపాదకులపై దాడులు, బెదిరింపులు, పోలీసుల మౌనం వంటి ఘటనలు జరిగినట్లు ఫిర్యాదులు అందాయని గుర్తుచేసింది. హైకోర్టు ఆదేశాల అమలులో భాగంగా సున్నితమైన, అత్యంత సున్నితమైన ప్రాంతాలను గుర్తించి, ప్రాంతాలవారీగా భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు రాష్ట్ర పోలీసు శాఖ తెలిపినట్లు ఉత్తర్వుల్లో ఉందని తెలిపింది.

కాగా, ఇప్పటివరకు తమ వినతిపత్రాలపై తీసుకున్న చర్యలు లేదా హైకోర్టు ఆదేశాల అమలుకు సంబంధించిన వివరాలు కమిషన్ నుంచి అందలేదని వినతిపత్రంలో పేర్కొంది. ఈ వివరాలు లేకపోవడం వల్ల పోలింగ్, ఓట్ల లెక్కింపు ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందనే నమ్మకం అభ్యర్థులకు, ఓటర్లకు కలగడం లేదని తెలిపింది.